# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 25 అక్టోబర్ 2023 : పేజీలు 9


## దువ్వూరు లో ఘనంగా ముగిసిన దసరా నవరాత్రి వేడుకలు



**దువ్వూరు, మేజర్ న్యూస్** :దసరా శరన్నవరాత్రులు చివరి రోజైన సోమవారం అమ్మవారి ఊరేగింపు,ప్రధాన రహదారి,పుర వీధులల్లో కొనసాగింది.దువ్వూరులోని మరకత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి విజయలక్ష్మి దేవిగా ఊరేగింపు చేశారు. మండల కేంద్రమైన దువ్వూరులో దసరా వేడుకలను తొమ్మిది రోజుల పాటు నిర్వహించే దేవీ శరన్నవరాత్రోత్సవాలు భాగంగా దువ్వూరులో సోమవారం రాత్రి ఘనంగా ముగిసాయి.దేవీ నవరాత్రి వేడుకల ముగింపు 9వ రోజున అమ్మవారికి మహార్నవి పూజలు భక్తిశ్రద్ధలతో చేపట్టారు.దువ్వూరు అమ్మవారి శాలలో అమ్మవారికి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు,అర్చనలు,పారాయణాలు చేపట్టారు.

మిగతా 2లో

# ఘనంగా దసరా ఉత్సవాలు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు ఈ పేరు చెప్పగానే విశిష్ట చరిత్ర కలిగిన ఆలయాలు ప్రతి ఒక్కరికీ గుర్తుకు వస్తాయి. దాంతో పాటు దసరా పండుగ... ఈ పండుగను పట్టణంలో 10 రోజుల పాటు విశేషంగా నిర్వహించడం ఒక ఎత్తైతే చివరి రోజు శమీ దర్శనం మరో ఎత్తు. విజయదశమి పర్వదినం రోజు ప్రొద్దుటూరు లో జరిగే శమీ దర్శనం వీక్షించడానికి పట్టణ, మండల ప్రజలతో పాటు జిల్లా నలుమూలల నుండి, ప్రక్క జిల్లాల నుండి కూడా ప్రజలు విచ్చేస్తారు. అంత ఘనంగా నిర్వహించడం వలనే ప్రొద్దుటూరు దసరా ఉత్సవాలలో రెండవ మైసూరుగా ఖ్యాతి గడించింది. ప్రొద్దుటూరు పట్టణంలో దసరా ఉత్సవాలు నిర్వహించే అమ్మవారి శాల, మహాలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి ఆలయం, రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయం, గౌరమ్మ కట్ట, రామలింగేశ్వర స్వామి ఆలయాలలో సోమవారం దసరా పర్వదినం సందర్భంగా విజయలక్ష్మి దేవి అలంకారం నిర్వహించారు. అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల అలంకారం నిర్వహించారు. కాగా సాయంత్రం అన్ని దసరా ఉత్సవాలు నిర్వహించే ఆలయాల నుండి స్వామి, అమ్మవార్లు కొర్రపాడు రోడ్డు లోని శమీవృక్షం వద్దకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించి, తిరిగి గ్రామోత్సవంగా కొర్రపాడు రోడ్డు, రాజీవ్ సర్కిల్, టిబి రోడ్డు, వైఎంఆర్ కాలనీ, హెూమస్పేట, పుట్టపర్తి సర్కిల్, సూపర్‌బజార్ రోడ్డుమీదుగా ఆయా దేవాలయాల వరకు గ్రామోత్సవం నిర్వహించారు. పట్టణంలోని మెయిన్ బజార్‌లో వున్న శ్రీ వాసవీ మత్కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయం నుండి వాసవీ మాత తొట్టి మెరవణి పురవీధులలో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని ఆలయాల దసరా ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## విలువిద్య అతి ప్రాచీనమైన విద్య

### - మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** తర తరాలుగా ప్రజా జీవితంలో భాగమైన విలువిద్యా అతి ప్రాచీనమైన విద్య అని మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక జడ్పీ క్రీడా మైదానంలో విలువిద్యా పోటిల నిర్వహణపై ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం విలువిద్యను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిమానవుడు ఆత్మరక్షణ, ఆహార సంపాదన కోసం విలువిద్యను ఉపయోగించేవారన్నారు. ఆధునిక మానవుడు విలువిద్యను ఒక క్రీడగా, కళగా చూస్తున్నారని తెలిపారు. విలువిద్యకు భారతీయ సంస్కృతికి అవినాభావ సంబందముందన్నారు. పురాణ పురుషులైన శ్రీరాముడు, శివుడు, అర్జునుడు, ద్రోణుడు, ఏకలవ్యుడు, కర్ణుడు గొప్ప విలుకాండ్రులని తెలిపారు. అలాగే విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు విలువిద్య ద్వారా ఆంగ్లేయులను ముప్పతిప్పలు పెట్టాడని చెప్పారు. వేంపల్లెలో విలు విద్యా ఆటల పోటీలు నిర్వహించడం హర్షణీయమంగా తులసిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, వినయ్ పాల్గొన్నారు.



## 26 మంది జూదరులు అరెస్టు : ఎఎస్పీ ప్రేరణ కుమార్



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:**స్థానిక రూరల్ పరిధిలోని, ద్వారకనగర్ లో రామాలయం దగ్గర గల మార్తల ఇంద్రసేనా రెడ్డి ఇంటిలో జూదం ఆడుతున్న దర్గా శోషణ్ భాష తో పాటు మరో 25 మందిని అరెస్టు చేసి వారి వద్ద ఉన్న 14.66 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎఎస్పీ ప్రేరణకుమార్ వెల్లడించారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అక్రమ సంపాదన కొరకు డబ్బులు పందెంగా పెట్టి చట్ట వ్యతిరేకమైన మంగతాయి( జూదం) ఆడుతున్నారని వచ్చిన ఖచ్చితమైన సమాచారం మేరకు ఈ దాడులు జరపడం జరిగిందన్నారు. ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె. చిరంజీవి, బి. శివ ప్రసాద్, సిబ్బంది, ఎస్ఇబి ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి , వారి సిబ్బంది కలిసి దాడులు చేశారు. మంగతాయి( జూదం) ఆడుతున్న ప్రొద్దుటూరు టౌన్ సుందరాచార్యుల వీధికి చెందిన దర్గా చాంద్ బాష, చౌటపల్లి గ్రామానికి చెందిన కనపర్తి అవినాష్ రెడ్డి దస్తగిరి పేటకు చెందిన నీలాపురం చాంద్ బాష, టీచర్స్ కాలనీకి చెందిన సావిలి చంద్రశేఖర్ రెడ్డి గాంధీ రోడ్డు కు చెందిన నారాయణ సుబ్బారావు, రామేశ్వరం కు చెందిన వుండేల ముని రెడ్డి, రామేశ్వరం సాయిబాబా కొట్టాలకు చెందిన బాపనపల్లె హరి, శ్రీరామ్ నగర్ కు చెందిన మంజుల వెంకట కృష్ణ, ఆర్ట్స్ కాలేజీ రోడ్డు కు చెందిన భూమిరెడ్డి వెంకట సుదర్శన్ రెడ్డి, ఆదెం హేమకుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం చందా నగర్ కు చెందిన మార్తల ఇంద్రసేన రెడ్డి, యర్రగుంట్ల మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన పుత్తా సతీష్ కుమార్ రెడ్డి, ప్రొద్దుటూరు టౌన్ శ్రీరామ నగర్ కు చెందిన బలిశెట్టి బాల మురళీ కృష్ణ, టీచర్స్ కాలనీకి చెందిన అన్నా సురేష్, వసంత పేటకు చెందిన పాలకాట శంకర్ కుమార్, రాజుపాలెం మండలం పోతుల కృష్ణయ్య నాయుడు, టంగుటూరు గ్రామానికి చెందిన దని రెడ్డి రామిరెడ్డి, ప్రొద్దుటూరు టౌన్ వైఎంఆర్ కాలనీకి చెందిన మల్లెల వెంకట నారాయణ రెడ్డి, బొల్లవరం కు చెందిన సుంకిరెడ్డి గంగిరెడ్డి, లింగారెడ్డి కొట్టాలకు చెందిన మెట్టుపల్లె చంద్రశేఖర్ రెడ్డి, టిబి రోడ్డు కు చెందిన ద్రోణా శ్రీనివాసులు, బుడ్డాయపల్లెకు చెందిన కట్టమీది శ్రీనివాసుల రెడ్డి, రామేశ్వరం కు చెందిన మోపూరి దస్తగిరి రెడ్డి, మోపూరి దస్తగిరి రెడ్డి, దేవేందర్ కుమార్, లలిత్ కుమార్ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 14,66,600 రూపాయల డబ్బులు , 52 ఇస్పేటాకులు పోలీస్ ప్రొసీడింగ్స్ ద్వార స్వాధీనం చేసుకొని వారి పై కేసు నమోదు చేశామని ఆమె వివరించారు.అసాఫిక

మిగతా 2లో

## తుమ్మలపల్లెకు రూ.20 టికెట్ వసూలు చేయడంపై డిఎంకు ఫిర్యాదు



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** పులివెందుల నియోజకవర్గం ఆల్ తుమ్మలపల్లి గ్రామానికి ఆర్టీసీ వారు 20 రూపాయలు టికెట్ వసూలు చేయడం అన్యాయమని తుమ్మలపల్లి సర్పంచ్ గజ్జల అనూష మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం డిపో మేనేజర్‌ను వారు కలిసి వినతి అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిసి బస్సు పులివెందుల నుంచి తుమ్మలపల్లె వెళ్లే వారికి 20 రూపాయలు వసూలు చేస్తున్నదని, ఫస్ట్ స్టాప్ కు మాత్రం పది రూపాయలు టికెటు వసూలు చేయడం జరుగుతుందని అక్కడి నుంచి తుమ్మలపల్లి 200 మీటర్లు ఉండదని కానీ అక్కడ నుంచి మళ్లీ పది రూపాయలు వసూలు చేయడం అన్యాయమని, రాయలపురం, తుమ్మలపల్లి, లచ్చుమారిపల్లి ఒకే పంచాయతీకి కిందికి వస్తాయని అంటున్నారు. గతంలో కూడా ఈ విషయం ఎంపీ దృష్టికి తీసుకెళ్లామని, అలాగే గత డిపో మేనేజర్ తీసుకువెళ్లామని తెలిపారు. డిపోమేనేజర్ ఈ విషయాన్ని ఆర్ఎం దృష్టికి తీసుకువెళ్తామని చెప్పడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కే రామాంజనేయ రెడ్డి, గజ్జల మహేశ్వర్ రెడ్డిలు ఉన్నారు

## రచయిత బొమ్మిశెట్టికి దివార్, మూలకార్జునీయం పుస్తకాల అందచేత



**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరుకు చెందిన రచయిత, హిస్టోరియన్ బొమ్మి శెట్టి రమేష్ కు కడప రాయలపంతుల పల్లె లోని సీనియర్ రచయిత, మాజీ ఏమ్మెల్సి షేక్ హుస్సేన్ (సత్యాగ్ని) స్వగృహంలో తను రాసిన దివార్, యోగివేమన విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ మూల మల్లికార్జున రెడ్డి మూల కార్జునీయం అభినందన సంచిక పుస్తకాలను మంగళ వారం అందజేసారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య పాల్గొన్నారు.

## కబడ్డీ విజేత నాగిరెడ్డిపల్లె జూనియర్స్



**నందలూరు మేజర్ న్యూస్ :** మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు హీరో ప్రభాస్ జన్మదిన వేడుకలు సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో నాగిరెడ్డిపల్లె జూనియర్స్ జట్టు విజేతగా నిలిచింది. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి కుమారుడు యువ నాయకుడు మేడా కృష్ణ తేజ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రథమ బహుమతి 10వేల రూపాయలు నాగిరెడ్డి పల్లె జూనియర్స్ జట్టుకు, ద్వితీయ బహుమతి 5 వేల రూపాయలు లేబాక జట్టుకు, తృతీయ బహుమతి 3 వేల రూపాయలు నాగిరెడ్డిపల్లె సీనియర్స్ జట్టుకు అంద చేశారు. మొదటి బహుమతిని జనాబ్ ఎస్టీ కాన్ చారిటబుల్ ట్రస్ట్, ద్వితీయ బహుమతి లక్ష్మీనారాయణ, తృతీయ బహుమతి సోమేశుల హరికృష్ణ లు వితరణ చేశారు. ఉదయం పోటీలను ఎస్ ఐ మహమ్మద్ అబ్దుల్ జహీర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, రాజంపేట రూరల్ జెసిఎస్ కన్వీనర్ వెలగచర్ల గంగిరెడ్డి, ఏ. జి.పి. షమీముల్లా ఖాన్, న్యాయవాది షేక్ మహమ్మద్ అలీ, చలపాటి నరసింహ శ్రేష్టి, క్రీడాకారుల కమిటీ సభ్యులు, నాగిరెడ్డిపల్లి యువకులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కువైట్ లో రక్తదానం చేసిన దస్తగిరి బాషా



**రాజుపాళెంమేజర్ న్యూస్:** సామాజిక సేవలో ఏ ప్రాంతంలో అయినా పాల్గొనేందుకు ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో సిద్ధంగా ఉంటామని రాజుపాళెం మండలం కొర్రపాడు గ్రామానికి చెందిన కట్టుబడి దస్తగిరి బాష తెలిపారు. సోమవారం కువైట్ సెంట్రల్ బ్లడ్ బ్యాంక్ (జాబ్రియా)లో స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు తెలిపారు. ప్రాణం ప్రాయస్థితిలో ఉన్న ఏ దేశ వ్యక్తికైనారక్తంతో అవసరం ఏర్పడుతుందని ఆపదలో ఉన్న వ్యక్తులకు రక్తదానం అందించడం ఎంతో గొప్ప విషయమని ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఉమర్ అన్నారు ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ టీమ్ మెంబెర్ అయిన దస్తగిరిభాషా కువైట్ లో రక్తదానం చేయడం అభినందనీయం అన్నారు.

## దువ్వూరులో ఘనంగా ముగిసిన దసరా నవరాత్రి వేడుకలు

**(మొదటి పేజీ తరువాయి)**అమ్మవారికి ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహమూర్తి పూజలు నిర్వహించారు . వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లింగం పట్టాభిరామయ్య తెలిపారు. తెనాలి డ్రమ్స్, డీజే, తెలుగు డూప్ హీరోస్ యువకులకు ఆకట్టుకున్నాయి. పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు,ప్రజలు అలాగే మంగళవారం దేవుని దువ్వూరు గ్రామంలో పురువీధుల్లో కూడా ఊరేగించారు .ఆర్యవైశ్యులు అందరూ వివిధ రకాల రంగులు చల్లుకుంటూ ఆనందంగా పండుగను జరుపుకున్నారు. భక్తులందరికీ ఆర్యవైశ్య సభ్యులు వారి ఇంటి దగ్గరికి వెళ్ళినప్పుడు పానియాలు, చల్లని మజ్జిగ, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఏదేమైనా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు .ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దువ్వూరు ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## శిల్పారామంలో దసరా సంబరాలు



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** స్థానిక పులివెందుల శిల్పారామంలో మంగళవారం దసరా సంబరాలు చివరి రోజు అట్టహాసంగా ముగిశాయని శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల భాగంగా చిన్నారులు మాస్టర్ యువకిషోర్, యువరాజా డ్యాన్సింగ్ స్కూల్, పులివెందుల వారి శిష్య బృందంచే జానపదం మరియు వెస్టన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. అమ్మా భవానీ లోకాలనేలే ఓంకార రూపవమ్మా పాటతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. గణపతి బప్పా మోరియా, గల్ గల్ సప్పుళ్ళ గాజులు తేస్తనే, భజే భాజే ఆ డోలు భజే భాజే ఆ డోలు భజేరే, ఆకాశంలో ఒక తారా నాకోసమొచ్చింది ఈ వేళ తదితెర నృత్యాలు తో శిల్పారామం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు యువకిషోర్, పరిపాలన అధికారి సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బసినికొండలో ఇన్నోవా ఢీకొని ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లి సమీపంలోని బసిలికొండ ఆంజనేయ స్వామి గుడి వద్ద బైకును ఇన్నోవా వాహనం ఢీకొని ఇద్దరు భవన కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మంగళవారం రాత్రి జరిగిన ఘటనపై మదనపల్లి రూరల్ పోలీసులు బాధితుల కుటుంబీకులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని వలసపల్లి పంచాయతీ కాట్లాట పల్లెకు చెందిన భవన కార్మికులు భాను ప్రసాద్ అలియాస్ అప్పల (21), పసుపులేటి మురళి (20) భవన కార్మికులుగా పనిచేస్తున్నారు. మంగళవారం సెలవు కావడంతో కూలి డబ్బుల కోసం మదనపల్లికి బైకులో వచ్చారు. డబ్బు తీసుకుని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా మార్గమధ్యంలోని బసినికొండ మూడు రోడ్ల కూడలికి సమీపంలోని ఆంజనేయ స్వామి గుడి వద్ద ఇన్నోవా కారు వేగంగా వచ్చి భవన కార్మికుల ప్రయాణిస్తున్న బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ నాలుగు కాళ్లు విరిగిపోయి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నారు. జతగాతులను స్థానికులు 108 వాహనాలు సకాలంలో రాకపోవడంతో గత్యంతరం లేక ఆటోలలో స్థానిక జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు వారికి మెరుగైన వైద్యం అందించి పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే తిరుపతి రుయాకు వెళ్లాలని రెఫర్ చేశారు. కుటుంబీకులు వారిని తిరుపతికి ప్రైవేట్ అంబులెన్స్‌లో తరలించారు. ఘటనపై మదనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఊరూరా జగనాసురదహనం.. బాబుతో నేను..



**కడప, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో గ్రామ గ్రామాన ప్రజలు జగనాసుర దహన కార్యక్రమాలు చేపట్టారని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలం ఖాన్ పల్లె లక్ష్మీరెడ్డి, మన్మోహన్ రెడ్డిలు అన్నారు మంగళవారం కడప నగరంలోని 48 వ డివిజన్లోని రామచంద్రాపురంలో విస్తృతంగా పర్యటన చేస్తూ ప్రజలకి చంద్రబాబు గారి అక్రమ అరెస్ట్ పైన మరియు భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ మే నెలలో జరిగిన మహానాడు లో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పేదలకు ఆరు మేనిఫెస్టో పథకాలు అమలు చేయడం జరిగింది. అందులో ఒకటి ప్రతి ఇంటికి నాలుగు సిలిండర్లు, ప్రతి ఇంట్లో మహిళలు ఎంతమంది ఉన్నా కూడా 1500 రూపాయలు చొప్పున నెలకు ఆర్థికంగా తోడ్పడటానికి వాగ్దానం చేయడం జరిగింది, తర్వాత మహిళలు ఎక్కడైనా కూడా ఉచితంగా బస్సులో ప్రయాణించడానికి చంద్రబాబునాయుడు హామీ ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ప్రతినెలా ఇవ్వడం జరిగింది, తల్లికి వందనం కింద ప్రతి కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15000 చొప్పున ఇవ్వడం జరుగుతుంది.ప్రతి ఇంటికి నల్ల తాగునీరు కొళాయిని ప్రతి ఇంటికి ఇస్తాను అని చెప్పేసి కూడా చెప్పడం జరిగింది. శాశ్వత గృహ నిర్మాణ పథకాలు ద్వారా ఇప్పుడు ఇచ్చే ఆర్థిక వనరులను రెండింతలుగా చేస్తాడని చంద్రబాబు వాగ్దానం చేయడం జరిగింది.



## ఆంజనేయస్వామి ఆలయం అభివృద్ధికి విరాళం

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని పిటిఎం రోడ్డులో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయానికి విజయదశమి సందర్భంగా సోమవారం ఆలయం అభివృద్ధికి పారిశ్రామి కవేత్త దంపతులు జయచంద్రారెడ్డి, కల్పనలు రూ.50వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం కన్యకపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,ఆర్యవైశ్యులు, డీలర్ విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 26 మంది జూదరులు అరెస్టు

**(మొదటి పేజీ తరువాయి)**కార్యకలాపాలను నిర్మూలించాలనే ఉద్దేశ్యంతో పోలీస్ డిపార్టుమెంటు సాధించిందన్నారు. అందులో భాగంగానే ప్రక్క సమాచారంతో పై రైడ్ ను జరిపి వారి అందరిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అసాఘిక కార్యకలాపాలను నిర్మూలించడానికి ప్రజలు, మీడియా , రాజకీయ నాయకులు సహకరిస్తున్నారని ఆమె తెలిపారు. ఇక ముందు కూడా వారి సహకారంతో ఇటువంటి దాడులు జరిపి ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యకలాపాలను నిరోదిస్తామని ఎఎస్పీ పేర్కొన్నారు. ఇకనైనా అందరిలో పరివర్తనం వచ్చి అసాంఘిక కార్యకలాపాలకు దూరం కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబి సిఐ మోహన్ రెడ్డి, రూరల్ సిఐ రమణారెడ్డి, ఎస్సై లు చిరంజీవి, శివప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమస్యలతో రైతు ఆత్మహత్యాయత్నం

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**కుటుంబ సమస్యలతో ఓ రైతు విషం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డ సంఘటన మంగళవారం కురబలకోట మండలంలో జరిగింది. ఇందుకు సంబంధించి ముదివేడు పోలీసులు బాధితుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని ఎర్రబల్లి పంచాయితీ పలక వారి పల్లిలో కాపురం ఉంటున్న బలక ఉమాశంకర్ రెడ్డి 46, ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు సమస్యల కారణంగా తీవ్ర మనస్తాపం చెంది జీవితంపై విరక్తితో పురుగుమందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు బాధితులని చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు అతనికి మెరుగైన వైద్యం అందించి పరిస్థితి మరింత విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఘటనపై ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ముబీన్ తాజ్ తెలిపారు



# యాకూబ్ సాహెబ్ మసీదు స్మశానవాటిక తొలగింపు అన్యాయం

**-కాంగ్రెస్ పార్టీ నేతలు అలీఖాన్, విష్ణు ప్రీతంరెడ్డి ఆరోపణ**



**కడప సిటీ మేజర్ న్యూస్:** కడప నగరంలోని యాకూబ్ సాహెబ్ మసీదు స్మశాన వాటిక స్థలాన్ని రోడ్డు విస్తరణ పేరుతో అక్రమంగా తొలగించడం అన్యాయమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షుడు పఠాన మహమ్మద్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ కడప నగర అధ్యక్షుడు వై. విష్ణు ప్రీతం రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముస్లింలకు అత్యంత పవిత్రమైన యాకూబ్ సాహెబ్ మసీదు స్మశాన వాటికలో కొంత స్థలాన్ని కడప కార్పొరేషన్ అధికారులు చేపట్టిన తొలగింపు చర్యలు సబబు కాదని ఆరోపించారు. చట్టబద్ధంగా విధి విధానాల ప్రకారం భూ సేకరణకు అధికారులు ప్రయత్నించ లేదన్నారు. కేవలం ఏకపక్షంగా మసీదు స్థలాన్ని, స్మశాన వాటికలోని అత్యంత విలువైన కొంత భాగాన్ని స్వాధీనపర్చుకోవడానికి చేపట్టిన చర్యలు అనధికారిక పరిధి కింద వస్తాయన్నారు. ముందుగా మసీదు కమిటీ తీర్మానం ద్వారా జిల్లా కలెక్టర్ సారధ్యంలో సంప్రదింపులు జరిగిన అనంతరం, రాష్ట్ర వకఫు బోర్డ్ కు సదరు తీర్మానం నివేదించి , తదుపరి సమావేశ తీర్మానం తర్వాత మసీదు స్మశాన వాటికపై తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. కానీ స్మశాన వాటికకు సంబంధించి అధికారులు, అధికార వైసీపీ ప్రభుత్వంలోని నేతల ఒత్తిళ్లకు తలొగ్గి మసీదు కమిటీ అంగీకారంతో ప్రమేయం లేకుండా 7.80 కోట్ల రూపాయల నష్టపరిహారాన్ని వకపు బోర్డులో జమ చేసి చేతులు దులుపుకున్నారన్నారు. రాజకీయ అఖిలపక్ష కమిటీ, మసీదు కమిటీ ప్రతినిధులు కార్పొరేషన్ అధికారులతో చర్చించినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ద్వారా నిర్వహించే మరో సమావేశంలో తగు నిర్ణయం తీసుకోనున్నట్లు.కార్పొరేషన్ అధికారులు హామీ ఇచ్చారన్నారు. కానీ ఇటీవల కార్పొరేషన్ అధికారులు, కడప తాసిల్దారు మసీదు కమిటీ అనుమతి లేకుండా స్మశాన వాటికలో ప్రవేశించి వారి కార్యకలాపాలు సాగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే మసీదు స్మశాన వాటిక స్థల స్వాధీనాన్ని ఆపకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పిసిసి రాష్ట్ర కార్య దర్శులు వెంకటరమణారెడ్డి, చార్లెస్ ఎన్ ఎస్ యు ఐజిల్లా అధ్యక్షుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

# నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి ఆపన్న హస్తం



**కమలాపురం మేజర్ న్యూస్:** నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన దాతలు వన్నెంపల్లి వెంకటరామయ్య ఆయన కుమారులు వాసు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి అభినందించారు మంగళవారం కమలాపురం మండలం ఎర్రగుడిపాడు గ్రామంలో నివసించే రామిరెడ్డి పద్మావతి దంపతులకు ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో వల్లూరు మండలం బీచ్ వారి పల్లెకు చెందిన శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిత్యవసర సరుకులు అందించారు వారికి మూడు నెలలకు సరిపడే బియ్యం నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి ఏదో ఒక విధంగా సహాయం చేయడం దాతలకు దేవుడిచ్చిన వరమని ఈశ్వర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీరామ స్వరాజ్య బృంద అధ్యక్షులు పోలు ఓబుల్ రెడ్డి శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ సలహాదారు సునీల్ కుమార్ రెడ్డి మహేష్ శ్రీకాంత్ నాగేంద్ర ఆర్.ఎం.పి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవగిరి అంకాళమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**రాజంపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం బావికాడపల్లె లో వెలిసిన శ్రీ శ్రీ దేవగిరి అంకాళమ్మ తల్లీకి దశరా సందర్భంగా అమ్మవారి కి దేవి నవరాత్రులు



ఉత్సవాలుఘనంగా నిర్వహించడం జరిగింది ఈ తల్లి కి కోరిన కోరికలు ఇచ్చే మహిమ గల అమ్మగాప్రజలు చెబుతారుఈ గ్రామం లో ఏ శుభ కార్యక్రమం జరిగిన మొదట అమ్మ వారి ని పూజిం చిన్న తరువాత నే మిగతా కార్యక్రమం చేస్తారు అలాంటి అమ్మవారి కి మంగళవారం ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమం, అభిషేకం, హారతి నిర్వహించిఅనంతరం గ్రామం లో భారీ అన్నధాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామం చుట్టపక్క గ్రామలోని ప్రజలు భారీ సంఖ్య లో పాల్గొన్నారు భజన కార్యక్రమం తో ప్రజల ను బాగా ఆకట్టు కున్నారుగ్రామం లోని ప్రజలందరూ ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో రైతులు పచ్చని పంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బావికాడ పల్లి యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగిసిన దేవి శరన్నవరాత్రులు





**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలో దేవి నవరాత్రుల వేడుకల ముగింపు కార్యక్రమాల్లో భాగంగా విజయదశమి వేడుకలు భక్తులు భక్తిశ్రద్ధలతో ఎంతో వైభవంగా నిర్వహిం చారు. వాటిలో భాగంగా పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీ అంకాలమ్మ దేవస్థానంలో, పద్మావతి సమేత శ్రీ వెంకటేశం రమణ స్వామి ఆలయంలో మరియు పార్నపల్లి రోడ్డు నందు కొలువై ఉన్న శిరిడి సాయి బాబా ఆలయంలో విజయదశమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించి విజయదశమి పురస్కరించుకొని సాయంకాల సమయాన మంగళ వాయిద్యాలు మేళ తాళాలు మరియు వివిధ సాంస్కృతిక కార్యక్ర మాలతో గ్రామోత్సవాలు నిర్వహించారు. హిందువుల పండుగల అన్నింటిలో అత్యంత ప్రాముఖ్యతను గొప్పతనాన్ని మహత్యాన్ని సంతరించుకున్న అతి పెద్ద వేడుక విజయదశమి పండుగ కాగా దసరా వేడుకలను పట్టణ పరిధిలో వైభవంగా శోభాయమానంగా సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు చిన్న పెద్ద తేడా లేకుండా కుల మతం తేడా లేకుండా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుంటూ అమ్మవారి నామస్మరణలతో మాత ఆలయాలు మారుమోగాయి ఈ సందర్భంగా ఆయా ఆలయాల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా మరియు పోలీసుల ఆధ్వర్యంలో పటిష్టమైనటువంటి భద్రత ఏర్పాట్లను భక్తులకు సౌకర్యవైనటువంటి ఏర్పాట్లను నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి భోజన మరియు అల్పాహార ప్రసాదాలు అందజేయగా ప్రత్యేకంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో చివరి రోజు రాత్రి 12 గంటలకు మొదలైనటువంటి గ్రామోత్సవ వేడుకలు మంగళవారం ఉదయం వరకు కొనసాగగా, మంగళవారం ఉదయం వసంతోత్సవాలు పూర్ణాహుతులతో పవళింపు సేవలతో నవరాత్రి వేడుకలను ఘనంగా ముగించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల చైర్మన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కత్తులతో దాడి..ఇద్దరి పరిస్థితి విషమం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని రామేశ్వరం మోరీల వద్ద వేంపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు పై గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేశారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.వేంపల్లికు చెందిన పవన్ కళ్యాణ్, వెంకటేష్, నాగేంద్రలు దసరా ఉత్సవాల్లో పాల్గొనేందుకు ప్రొద్దుటూరు పట్టణంలోని వారి బంధువుల ఇంటికి సోమవారం రాత్రి వచ్చారు. ఆటోలో వెళు_న్న వీరి ఆటోకు ద్విచక్ర వాహనాల్లో వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు ఢీకొట్టారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఇది వివాదంగా మారడంతో అప్పటికే కత్తులతో వచ్చిన దుండగులు వేంపల్లి యువకులపై దాడి చేశారు. కత్తులతో పొడిచి పారిపోయారు. తీవ్ర రక్త గాయాలతో ఉన్న బాధితులను ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్ కు తరలించారు. కత్తులతో పొడిచి పారిపోతున్న వారిని స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ద్విచక్ర వాహనాన్ని వదిలి పారిపోయారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. దాడి చేసిన వారి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

# విజయానికి ప్రతీకగా దసరా

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా పండుగ నిలిచిందని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి అన్నారు.సొసైటీ కాలనీ రామాలయం వీధి నందు యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి ప్రతిమ దర్శనానికి కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి వెళ్లారు.ఆయనతోపాటు వైసీపీ యువ నాయకుడు సాయి శేఖర్ రెడ్డి,వల్లాల విశ్వనాథరాజు, శివారెడ్డి, గంగాధర్, తదితరులు ఉన్నారు.సర్పంచ్ పసుపులేటి చలపతికి,విక్కీ,మున్నా,వినోద్, హరి,విష్ణు,కౌశిక్,తాళ్ల గిరి,అమర,రోహిత్, విశ్వనాథరెడ్డిలతోపాటు తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ మనిషి తనలోని కామ,క్రోధ,మద, మస్తార,మోహ,లోబ,స్వార్ధ,అన్యాయ,అవమానవత,అహంకార,అనే దుర్గుణాలను ఈ నవరాత్రులలో అమ్మవారి శరణు జొచ్చి,తమలో ఉన్న దుర్గుణాలను తొలగించుకొనుటకు ఆధ్యాత్మికంగా ఉత్తమమైన మార్గం ఈ శరన్నవరాత్రులు. జయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణునిపై గెలిచిన సందర్భంగా పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి చూసిన రోజుగా చరిత్ర చెబుతుంది. దుర్గాదేవి మహిస సూరుడఅనే రాక్షసులతో తొమ్మిది రాత్రులు యుద్ధం చేసి అతనిని వధించి విజయాన్ని పొందిన సందర్భంగా పదో రోజు ప్రజలంతా సంతోషంగా ఈ పండగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు.

# వైభవంగా దసరా వేడుకలు



**తంబళ్లపల్లి, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి మండలంలో దసరా వేడుకలు ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లయ్యకొండలో భ్రమరాంబిక దేవికి వందలాది మంది మహిళలు ఉపవాస దీక్షతో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప, దీప, నైవేద్యాలతో బాటు దీపోత్సవం నిర్వహించారు. అదేవిధంగా గౌరీ మాత ఆలయం, వెలుగు మల్లమ్మ ఆలయాలలో ప్రత్యేక పూజలు జరిగాయి. అదేవిధంగా సోమేశ్వర స్వామి ఆలయం, కోసువారిపల్లి ప్రసన్న వెంకటేశ్వర ఆలయం, కుక్క రాజు పల్లి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం భక్తులతో కిటకిట లాడాయి.

# సైకో జగన్ పోవాలి బాబు బయటకు రావాలి

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:**రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న సైకో జగన్ పోవాలని అక్రమంగా అరెస్టు చేయబడిన చంద్రబాబు నాయుడు బయటకు రావాలని మాజీ మార్కెట్ చైర్మన్ కాలాడీ ప్రభాకర్ రెడ్డి, టిడిపి నాయకుడు ఆర్ నాగేంద్ర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేసి వేధిస్తున్నారని ప్రజలు చూస్తున్నారని 2024 ఎన్నికల్లో జగన్ జైలుకు వెళ్లక తప్పదని ఆయన అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రాజకీయ కక్షలతో



బాబును అరెస్టు చేసి ఇబ్బందులు పెడుతున్నారని తొందర్లో ప్రజలు జగన్ ను జీవితాంతం జైల్లో పెడతారని వారన్నారు. టిడిపి నాయకులు రెడ్డప్పరెడ్డి, అజంతుల్లా ,మంజూరు, ఇస్మాయిల్, అమీర్ వాసు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును సద్వినియం చేసుకోండి

**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నీలాపురం గ్రామంలో నేడుబుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రాథమిక వైద్యాధికారిణి సమీరా పేర్కొన్నారు.మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంనందు డాక్టర్ సమీరా మాట్లాడుతూ నేడు బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు నీలాపురం గ్రామంలోని సచివాలయం నందుఉదయం 9గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు జరుగునని డాక్టర్ తెలిపారు. ఈ క్యాంపుకు కడప రిమ్స్ హాస్పిటల్ నుంచి జనరల్ సర్జరీ ,జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్లుహాజ రవుతారని డాక్టర్ సమీరాతెలిపారు. కావున నీలాపురం సచివాలయ పరిధిలోని గ్రామాలప్రజలు ఈ క్యాంపును సద్వినియం చేసుకోవాలని ఆమె సూచించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు ముఖ్యమంత్రి సహాయని నిధి కింద.4.30.000 రూపాయలను బాధితులకు చెక్కులను అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవానికి వైద్యం అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ ఏర్పాటు చేశారని అది వర్తించని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపారు మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు సమాజంలోని పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించ విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాజాగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టి నేరుగా గ్రామాలలో పట్టణాల్లో వైద్య పరీక్షలు చేయించి వైద్యం అందిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో దన్నవాడ మహేశ్వర్ రెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు బాధితులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా విజయదశమి వేడుకలు...



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని పాత ములకలచెరువు గ్రామంలో సోమవారం శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా అమ్మవారికి వివిధ పూలతో అలంకరణ చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం గ్రామంలో డప్పులు మంగళ వాయిద్యాలతో అమ్మవారి ఊరేగింపు కనుల పండుగగా కొనసాగింది. మహిళల కోలాటాలు, భజనలు,యువత ఆనందోత్సవాల మధ్య టపాసుల మోతతో గ్రామ వీధులలో ఘనంగా ఊరేగించారు. కార్యక్రమంలో భక్తులు, మహిళలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలు ఆనందంగా జీవించాలి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు ఆనందంగా జీవించాలని జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు పేర్కొన్నారు. మదనపల్లి పట్టణం,నీరుగట్టువారిపల్లె మదర్ మీరా పాఠశాల దగ్గర తిలక్ రోడ్ నందు శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పరిమళ రెడ్డి,ప్రభు దంపతులు మరియు రాజశేఖర్లు దుర్గ అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.వారి ఆహ్వానం మేరకు జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు,చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత,జనసేన సీనియర్ నాయకులు హరిప్రసాద్,రాజశేఖర్, చంద్రశేఖర్ తదితరులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ ఈ విజయదశమి వేళ ప్రతి ఇంట ఆనందం వెల్లి విరియాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.అంతకుముందు స్థానిక ప్రజలు శ్రీరామ రామాంజనేయులకు ఘనస్వాగతం పలికారు.

## పోరుమామిళ్ల చెరువులో ఇంటర్ విద్యార్థి మృతి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:**తెనాలి కి చెందిన వసంత రెడ్డి పోరుమామిళ్ల చెరువులో పడి మృతి చెందాడు ఈ అబ్బాయి ఇంటర్మీడియట్ చదువుతున్నట్లు తెలిసింది దసరా పండుగ సందర్భంగా స్నేహితులతో కలసి పోరుమామిళ్ల మండలం తిరువెంగళపురం గ్రామానికి వచ్చాడు మంగళవారం మధ్యాహ్నం స్నేహితులతో కలసి పోరుమామిళ్ల చెరువులో ఈతకు వెళ్లి మృతి చెందినట్లు తెలిసింది మృతదేహాన్ని పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## ఎగువపల్లిలో బైకుకు పందిగుద్ది శివ కోటిరెడ్డి మృతి

**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలోని ఎగువపల్లి గ్రామంలోని గవిరెడ్డి శివ కోటిరెడ్డి (28) ఆదివారం రాత్రి 10:00 గంటల టైంలో దిగువపల్లి గ్రామం నుంచి ఎగువపల్లికి బైక్ లో వస్తుండగా కొత్త బావి సమీపాన అడవి పంది బైకుకు ఢీకొట్టగా శివ కోటిరెడ్డి రోడ్డు మధ్యలో పడి ఉండగా అదే గ్రామానికి చెందిన దాసిరెడ్డి ప్రతాపరెడ్డి చూసి గ్రామస్తులకు అతని భార్య హరితకు తెలపగా గ్రామస్తులతో కలిసి వచ్చి ఆమె భర్త శివ కోటిరెడ్డిని చూసి స్పృహ కోల్పోయి అక్కడనే కుప్ప కూలిపోయింది. గ్రామస్తులు 108 వాహనానికి ఫోను చేయగా కొన ఊపిరితో





ఉన్న శివ కోటిరెడ్డిని 108 వాహనంలో పులివెందుల ఏరియా హాస్పిటల్కు తరలించగా డ్యూటీలో ఉన్న డాక్టర్ అతని పరీక్షించి అతని తలకు తీవ్ర గాయాలు కాగా చెవుల్లో నుండి ముక్కల ఉండి రక్తం రావడంతో మార్గమధ్యంలో మరణించి ఉంటాడని డాక్టర్ నిధారించగా శివ కోటిరెడ్డి భార్య హరిత కు 6 సంవత్సరాల కుమార్తె ఆమె ఫిర్యాదు మేరకు లింగాల పోలీస్ స్టేషన్ లో కేసునమోదు చేశారు. పోస్టుమార్టం అనంతరం ఎగువపల్లి గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.

# మిసెస్ సింగపూర్ - 2023 అందాలపోటీలో విజయకేతనం ఎగరవేసిన తెలుగు వనిత





**పులివెందుల మేజర్ న్యూస్:**అందం, ప్రతిభ మరియు మహిళల ఆత్మవిశ్వాసాన్ని ప్రోత్సహించడంలో ప్రసిద్ధి గాంచిన లూమియర్ అంతర్జాతీయ సంస్థ , సింగపూర్ లో 21 అక్టోబర్ 2023 తేదీన నిర్వహించిన అందాల పోటీలలో కడప జిల్లా పులివెందులకు చెందిన చిలకల విజయ దుర్గ " లిమిసెస్ ఆసియా ప్రపంచ సుందరి – 2023లి " విజేతగా నిలిచింది. ఎంతో కన్నులవిందుగా జరిగిన ఈ కార్యక్రమంలో పోటీదారులు అందరు కూడా అద్భుతమైన ప్రదర్శనలు, అసాధారణమైన తేజస్సు మరియు ప్రతిభతో ఆహుతులు అందరికి ఉత్సాహం నిండిన ఒక మరపురాని సాయంత్రాన్ని అందించారు. పోటాపోటీగా జరిగిన ఈ పోటీలలో విజేతను ఎంపిక చేయడంలో న్యాయనిర్ణేతలు చాలా కష్టమైన సవాళ్లను ఎదుర్కొన్నామని తెలియచేసారు. ఈ పోటీలలో విజేత గా నిలిచిన విజయ తన సమర్ధత, అద్భుతమైన ప్రదర్శనలు మరియు అచంచలమైన సంకల్పంతో న్యాయనిర్ణేతలను మరియు ప్రేక్షకులను ఆకర్షించింది. ఆమె చరిష్మా మరియు ప్రతిభ ఆమెను కిరీటానికి అర్హమైన గ్రహీతగా చేసింది అని న్యాయనిర్ణేతలు మరియు నిర్వాహకులు తెలియచేసారు. ప్రతిష్టాత్మకమైన కిరీటంతో పాటుగా, విజయ లిఆసియా పసిఫిక్ క్వీన్ ఆఫ్ సబ్‌స్టాన్స్ – 2023లి మరియు లిమిసెస్ సింగపూర్ – మిసెస్ కైండ్‌నెస్‌లి వంటి ప్రతిష్టాత్మక టైటిల్స్ కూడా అందుకుంది. పోటీ నిర్వాహకులు, స్పాన్సర్‌లు మరియు మద్దతుదారులు తమ అందాల రాణికి హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు.లూమియర్ సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ విజయ ప్రదర్శన సింగపూర్ సమాజంలోనే కాకుండా ప్రపంచంలో కూడా ప్రేరణ మరియు మహిళా సాధికారత యొక్క వెలుగుగా పనిచేస్తుందని అలాగే మా సంస్థ ద్వారా మహిళలను ప్రోత్సహించడానికి , స్వచ్ఛంద కార్యక్రమాలు మరియు ఆమె హృదయానికి దగ్గరగా ఉండే సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి తోడ్పడుతుందని తెలిపారు.విజయ మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా సింగపూర్ లో నివసిస్తున్నానని, మొదటి ప్రయత్నంలోనే " లిమిసెస్ ఆసియా ప్రపంచ సుందరిగాలి " ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందని అలానే కుటుంబం మరియు స్నేహితుల అపారమైన ప్రేమ, ప్రోత్సాహం మరియు మద్దతు లేకుండా ఇవన్నీ సాధ్యం కాదని తెలిపారు. ఈ ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లను , కష్టాలను ఎదుర్కొన్నానని, అవన్నీ అధిగమించి విజయం సాధించడం ఎంతో సంతోషిస్తున్నానని, అలానే సంఘంలో మహిళాభివృద్ధి కోసం మరియు సేవా కార్యక్రమాలతో సానుకూల ప్రభావం చూపడానికి ఈ అవకాశాన్ని ఉపయోగిస్తానని తెలిపారు. విజయ తల్లిదండ్రులు చిలకల వేణు గోపాల్ రెడ్డి, రమాదేవి మరియు అత్తమామలు సుంకర జగన్ మోహన్ రావు, అరుణ ఇంకా భర్త ప్రదీప్, కుమారుడు శ్రీహన్ మాట్లాడుతూ, విజయ సాధించిన విజయం తమకెంతో గర్వకారణం అని చాల ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# విజయవంతంగా ముగిసిన విజయదశమి ఉత్సవాలు



**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు లోని కడప రోడ్‌లో ఉన్నటువంటి పెద్ద సాయిబాబా మందిరంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవ ఆహ్వానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు దొంతు సుబ్రమణ్యం, వక్త ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచార ఆంధ్రప్రదేశ్ విజయ ఆదిత్య, మైదుకూరు ఖండ కార్యవాహ పాశం అనిల్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ ఆంధ్ర ప్రదేశ్ విజయ ఆదిత్య మాట్లాడుతూ విజయపు శక్తి పర్వదినంగా మనం ప్రతి సంవత్సరం విజయదశమి వేడుకలు జరుపుకుంటూనే ఉన్నాం భారత విశ్వ గురువుగా ఒడి ఒడిగా అడుగులేస్తున్న వేళ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 98 సంవత్సరాలు పూర్తి చేసుకుని 99 వ సంవత్సరంలోకి అడుగులేస్తున్న శుభదినమే విజయదశమి పర్వదినం దేశం నిర్మాణం భాగస్వామిలై స్వయం సేవకులకు మరియు హిందూ బంధువులందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ డాక్టర్ జీ నీవు నాటిన ఆర్ఎస్ఎస్ అనే మొక్కదినదిన ప్రవర్ధమానమై దేశమామంతావిస్తరించినది హిందు మత రక్షణకు నీ వు నడిచిన మార్గంలో నడుస్తాం1925 లోవిజయదశమి రోజున ఆర్ఎస్ఎస్ స్థాపించ బడి నదిరాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 99 సంవత్సరాల క్రితం ఇదే రోజున (విజయదశమి) కేవలం 18 మందితో, ఎంతో ముందు చూపుతో, స్వాతంత్ర సమరయోధుడు, మహానుభావుడు, కేశవరావు బలే రామ్ ఎడ్గేవార్ స్థాపించడం జరిగింది. అది ఈరోజు ప్రపంచంలోనే అతి గొప్ప సంస్థ, సుమారు పది లక్షల మంది, దేశ క్షేమం కోసం ప్రాణాలర్పించే కార్యకర్తలు ఉన్న గొప్ప సంస్థ, ప్రపంచంలోని ఎందరో మహానుభావులు గొప్ప సంస్థగా కీర్తించబడుతున్న సంస్థ ఇది ఈ విధంగా సంఘం అధికాధికంగా విస్తరించుతూ వచ్చింది. సంఘ గంగ దూరతీరాలకు ప్రవహిస్తూ వచ్చింది. హిమాలయం సమారభ్య యవధిందూ సరోవరం తం దేవా నిర్మితం దేశం హిందుస్థానం ప్రచక్షతే హిమాలయ పర్వతముల నుండి హిందూ మహాసముద్రం వరకు గల ఈ విషయాల దేశము దేవతలచే నిర్మించబడిన స్వతసిద్ధమైన దేశం ఇదే హిందుస్థానము లేదా హిందూ దేశంగా ప్రసిద్ధి చెందింది. అని తెలపడం జరిగింది.

# మరణించిన డ్రైవర్ కుటుంబానికి 20 లక్షలు ప్రమాదం భీమ వర్తింప చేయండి

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఆల్ ఆంధ్ర డ్రైవర్స్ క్లీనర్స్ యూనియన్ నాయకులు ర్యాలీ అంకాలమ్మ గుడి దగ్గర నుండీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలిలో ఆల్ ఆంధ్ర డ్రైవర్స్ క్లినర్స్ వెల్ఫేర్ అధ్యక్షులు బాబురావు కి గణ స్వాగతం పలికారు. అనంతరం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగిన, ఇతర రాష్ట్రలలో అయినా డ్రైవర్ చనిపోతే అతని పార్థివదేహాన్ని సొంత గ్రామానికి ప్రభుత్వం ఖర్చుతో తీసుకొని రావాలని , డ్రైవర్ ప్రమాదవశాత్తు చనిపోయిన తర్వాత ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం 20 లక్షలు సహాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ మీద అక్కడున్న ప్రజలు మ్యాన్ హ్యాండ్లింగ్ చేయకుండా చట్టపరమైన రీతిలో ప్రభుత్వం శాశ్వత జీవో ను అములు చేయాలని కోరారు అంటూ మాట్లాడారు. స్థానిక డ్రైవర్ ప్రతాప్ మాట్లాడుతూ మా ఈ న్యాయమైన కోరికలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిగణలోకి తీసుకొని చేయాలినీ కోరారు తోటి డ్రైవర్లు మరియు క్లీనర్లకు వాహనాలు నడుపుతున్న సమయంలో మద్యం సేవించి వాహనాన్ని నడపరాధు ట్రాఫిక్ పద్ధతులను సూచనలను నియమాల్ని పాటించమని అందరికీ సలహాలు ఇచ్చారు అలాగే మద్యం సేవించి వాహనం నడపరాదు అని కూడా సలహా ఇచ్చారు. అలా మద్యం సేవించి నడిపితే చట్టపరమైన కేసులు నమోదు చేస్తారు కాబట్టి ప్రతి డ్రైవరు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి క్లీనర్లు చాలా జాగ్రత్తగా వారి విధులను పాటిస్తూ ఉండాలని మాట్లాడారు స్థానిక డ్రైవర్ లో ఒకరైన అంజి మాట్లాడుతూ కరోనా సమయం లో అటు ప్రభుత్వము లో కానీ ప్రజలలో కానీ మా డ్రైవర్లను గుర్తించిన దాఖలాలు లేవని వాపోయారు అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వాం ప్రవేసిపెట్టిన ప్రమాద బీమాను మమ్మల్ని గుర్తించి మాకు ప్రమాద బీమా ను వర్తింప చేయాలని కోరారు. మరో డ్రైవర్ ఆనంద్ మాట్లాడుతూ మనలో, మనకు విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందిస్తామని నాయకుల ఎదుట మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిలమకూరు డ్రైవర్లు క్లీనర్లు పాల్గోని సభ్యత్వం నమోదు చేసుకొనారు.



# అంబరాన్ని అంటిన వెల్లాల దసరా ఉత్సవం

## సతీ సమేతంగా చెన్నకేశవ శ్రీ భీమలింగేశ్వర స్వామి శమీ వృక్ష దర్శనం - అలరించిన కళాజాత ప్రదర్శన



**రాజుపాళెంమేజర్ న్యూస్:** శరన్నవరాత్రుల్లో రోజుకొక అలంకారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు సోమవారం సాయంత్రం విజయదశమి పురస్కరించుకొని వెల్లాల పుణ్యక్షేత్రంలో శమీ వృక్ష దర్శన గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సింహ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి నంది వాహనంపై గంగా గౌరి సమేత శ్రీ భీమలింగేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేశారు. దేవస్థానం ఎదురుగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం పగిడాల గ్రామం సమీపంలోని జమ్మి చెట్టు వద్దకు శమీ వృక్ష దర్శనానికి బయలుదేరి వెళ్లారు. స్వామి అమ్మవార్ల వాహనాన్ని పెద్ద ఎత్తున భక్తులు ముందుకు కదిలించగా దేవస్థానం పరివారంతో మంగళ వాయిద్యాలు డప్పుల మోత తో ఈ ఉత్సవం ముందుకు సాగింది .గ్రామోత్సవానికి ముందుగా నంద్యాల జిల్లాకు చెందిన శ్రీ మహిషాసుర మర్దిని కళాజాత బృందం ప్రదర్శన నృత్య రూపం కనువిందు చేసింది. భీకర రూపంలో మహిసాసురా మర్దిని అలంకారం రాక్షస గణాలు కనకదుర్గమ్మ అమ్మ వారి రూపా లతో ఈ కళాజాత సాగింది .శమీ వృక్షం వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి ఈ పూజా కార్యక్రమంలో పగిడాల గ్రామ సర్పంచ్ కానాల రాధ కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఎన్నడూ లేని విధంగా ఇక్కడి దసరా ఉత్సవాలను ప్రత్యేకంగా నిర్వహించారు దేవస్థానం చైర్మన్ కానాల విజయలక్ష్మి ఈవో బి.వి నంసయ్య మండల వైసీపీ నాయకుడు కానాలబలరామిరెడ్డి ఆధ్వర్యంలో ఈ ఉత్సవం జరిగింది గ్రామోత్స వంలో దేవస్థానంసీనియర్ అసిస్టెంట్ రామమోహన్అర్చకులుఆయాగ్రా మాలనుంచివచ్చినప్రజలు పాల్గొన్నారు



**గ్రామదేవత అంకాలమ్మ శమీ వృక్ష దర్శనం : కన్నుల పండుగగా సాగిన గ్రామోత్సవం**

మండల కేంద్రమైన రాజుపాళెంగ్రామం కొత్త కొట్టాల లో వెలసిన పురాతన గ్రామదేవత అంకాలమ్మ తల్లి దసరా ఉత్సవం కన్నుల పండుగగా జరిగింది సోమవారం గ్రామదేవత అంకాలమ్మ తల్లి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు విజయదశమి పురస్కరించుకొని సాయంత్రం జరిగిన శమీ వృక్ష దర్శన గ్రామోత్సవంలో పెద్ద ఎత్తున ఆ గ్రామ ప్రజలు కొత్తకొట్టాల కాలని వాసులు పాల్గొన్నారు అంకాలమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక వాహనంపై కూర్చుం డబెట్టి పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు అనంతరం తప్పెట్లు మేళ తాళాలు మధ్య గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం వద్ద ఉన్న శమీ వృక్షం వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు పూజా కార్యక్రమాలు అనంతరం గ్రామోత్సవాన్ని నిర్వహించారు



# బుద్ధునికొండలో ఘనంగా అశోక విజయదశమి

## ధమ్మవిజయ మహెూత్సవం పేరుతో వేడుకలు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి రూరల్ మండలం,అంకిశెట్టిపల్లి వద్దనున్న బుద్ధునికొండపై మంగళవారం అశోక విజయదశమి పర్వదినాన్ని "ధమ్మ విజయ" మహెూత్సవం పేరుతో ఘనంగా నిర్వహించారు.ఉదయం 8 గంటలకే బుద్ధ అంబేద్కర్ సమాజ్ ట్రస్ట్ సభ్యులు,బౌద్ధాభిమానులు పెద్దసంఖ్యలో బుద్ధునికొండకు చేరుకున్నారు. అక్కడున్న బోధి వృక్షమును,తథాగతుడు భగవాన్ బుద్ధుని విగ్రహాన్ని వివిధరకాల పుష్పములతో అలంకరించారు.దూపదీపాలతో అభిషేకించారు.అనంతరం భగవాన్ బుద్ధుని ప్రతిమలను పూలతో అలంకరించిన కలసములను తలపై ఎత్తుకొని,త్రిశరణాలను పటిస్తూ బోధి వృక్షం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.అక్కడి నుండి భగవాన్ బుద్ధుని విగ్రహ స్తూపం వద్దకు చేరుకొని ప్రదక్షిణలు చేసి,తథాగతుడి ముందు మోకరిల్లారు. త్రిశరణములు, పంచశీలాలు పటించి బుద్ధ వందనం చేశారు.ఈ సందర్భంగా బుద్ధ అంబేద్కర్ సమాజ్ ఫౌండర్ ట్రస్టీ ఉపాసక పీటీయం శివప్రసాద్ మాట్లాడుతూ ఎన్నో యుద్ధాలను జయించి, అఖండ భారతన్ని పరిపాలించిన గొప్ప చక్రవర్తి అశోకుడు అని చెప్పారు.కళింగ యుద్ధంలో విజయం సాధించి ఏడాది పూర్తి అయిన సందర్భంగా,పదిరోజుల పాటు ఘనంగా ఉత్సవాలు నిర్వస్తున్నట్లు సామ్రాట్ అశోకుడు ప్రకటించడం జరిగిందని,దీంతో అఖండ భారతదేశమంతటా ప్రజలు ఈ పదిరోజుల పండుగను ఘనంగా జరుపుకున్నారని చెప్పారు. ఈ పదిరోజులూ రోజుకొకటి చొప్పున పదిరకాల ప్రజా సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అశోకుడు ప్రకటించారని చెప్పారు.చివరగా పదవరోజు అంటే దశమి రోజు తాను యుద్ధాన్ని వదిలేస్తున్నానని,తన వారసులెవరు ఇకమీదట రాజ్యం కోసం యుద్ధాలు చేయబోరని,తాము తధాగతుడు చెప్పిన బౌద్ధ ధమ్మ మార్గంలో పయనిస్తామని అశోకుడు గొప్ప ప్రకటన చేశారని చెప్పారు.ఇదే రోజున అంబేద్కర్ మహాశయుడు నాగపూరులో ఆరు లక్షల మందితో బౌద్ధ ధర్మాన్ని స్వీకరించి,భారతదేశంలో బౌద్ధ ధర్మాన్ని పునరుజ్జీవింప చేయడానికి భీజం వేశారన్నారు.ఇజ్రాయిల్-పాలస్తీనా,రష్యా- ఉక్రైన్, అమెరికా - క్యూబా ఇలా ప్రపంచమంతా యుద్ధ మేఘాలుఅలుముకుంటున్నవేళ అందరూ సామ్రాట్ అశోకున్ని అధ్యయనం చేయడం, ఆచరించడం ప్రపంచ శాంతికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని శివప్రసాద్ చెప్పారు.అత్యంత వైభవోపేతంగా జరిగిన ఈ వేడుకల్లో బుద్ధ అంబేద్కర్ సమాజ్ ట్రస్ట్ సభ్యులు బురుజు లక్ష్మీనారాయణ, వి.ముని వెంకటప్ప,చాట్ల బయన్న,నీరుగట్టి రమణ, ముత్యాల మోహన్, మలారి గిరిబాబు,బండకోట రవి,చెంబకూరి గణేష్,సొన్నికంటి రెడ్డెప్ప,రాయల్ సూర్య,గిన్నెల మనోహర్ రెడ్డి, గంగులప్ప, రవిశంకర్,జి.వి. రమణ,క్రాంతి,రెడ్డిప్రసాద్, ప్రదీప్ తదితరులతో పాటు బౌద్ధభిమానులు ఏ.వి.రమణ,గంగరాజు పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# నూతన బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** విజయదశమి పర్వదినాన్ని పురస్క రించుకొని మంగళవారం మధ్యాహ్నం వైస్సార్సీపీ కార్యాలయం ప్రక్కన నూతన బిల్డింగ్ నిర్మాణానికి , ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు భూమి పూజ చేసారు.కొరముట్ల శ్రీనివా సులు తనయుడు కొరముట్ల రాజశేఖర్, కోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి, రాజేంద్ర సిద్దయ్య, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఎస్సీ మోర్చా అర్బన్ మండల అధ్యక్షుడుగా మురళీకృష్ణ



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** బిజెపి ఎస్సీ మోర్చ పులివెందుల మండలం పులివెందులకు చెందిన అర్బన్ మండల అధ్యక్షులుగా మండాది మురళీకృష్ణ పులివెందుల రూరల్ మండలాధ్యక్షులుగా జె రామకృష్ణ నియమించడం జరిగింది ఈ మేరకు బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్ బిజెపి కడప జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోడిమూర్తి శ్రీరాములు వారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై నవీను పాల్గొన్నారు

# టి.కమ్మపల్లి గ్రామంలో సైకో పోవాలి సైకిల్ రావాలి కార్యక్రమం



**పుల్లంపేట మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలం టి.కమ్మపల్లి గ్రామంలో సైకో పోవాలి సైకిల్ రావాలి అనేనినాదాలతో హెూరెత్తించినది .జగనాసుర పాలన అంతమయ్యి, చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యముల తిరిగివచ్చి మన రాష్ట్రానికి మంచి పాలన అందించాలని ఆ దుర్గామాతను కోరుకుంటూ సైకో పోవాలని, జగనా సుర, నినాదాలను కాల్చి వేయడం జరిగింది.కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, సీనియర్ నాయకులు పోలినేని సుబ్బరాయుడు నాయుడు, కాపెర్ల వెంకట నారాయణ నాయుడు, గడపర్తి శ్రీనివాసులు నాయుడు, నేలపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,సింగన వెంకటేశ్వర్లు నాయుడు, పోలి నేని వెంకటేశ్వర్లు నాయుడు,కంచర్ల పరశురాం, తెలుగు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# దశరథమహారాజ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి



**చక్రాయపేట మేజర్ న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలోని చక్రయపేట మండలంలోని దేవరగట్ట, నాగులగుట్టపల్లి మార్గ మధ్యలో ఆంధ్రా అయోధ్య అయినటువంటి త్రేతాయుగంలో వెలసిన శ్రీశ్రీశ్రీ దశరథమహారాజ దేవస్థానంలో పులివెందుల ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి నాయకున్ని పరామర్శించిన బీటెక్ రవి వాటిలో భాగంగా అనంతరంపులివెందుల నియోజకవర్గంలోని చక్రయపేట మండలం చిలేకంపల్లి గ్రామం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దేశాయ్ రామలింగారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న పరామర్శించడాం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# చంద్రబాబు నాయుడుపై దుర్గమాత ఆశీస్సులు మెండుగా ఉండాలి

### – ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి నాయకులు



మదనపల్లె,మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి, టిడిపిఅధినేతనారాచంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని ఆ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులులతో నారా చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉండాలని అమ్మవారిని వేడుకొన్నారు. సోమవారం పట్టణంలోని,కమ్మగడ్డ వీధిలో తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ తెలుగు యువత ఆధ్వర్యంలో దసరా నవ రాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద విజయదశమి వేడుకలుఘనంగానిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గం ఇం చార్జి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, యువ నాయకులు యశస్వి రాజ్, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్,తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి రాటకొండ మధుబాబు, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు, మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు ఎస్.ఏ మస్తాన్, రామక్రిష్ణ, మహిళా నాయకురాలు విజయమ్మ, మైనారిటీ నాయకులు సికిందర్, శ్రీనివాసులు, బాబు నాయు డు,ప్రతాప్, సోమ శేఖర్, రఘులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడు ఉండాలని వేడు కొన్నారు. నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుం డాలని ఆయన మచ్చలేని మనిషిగా ఈ అక్రమ కేసుల నుండి బయటకు వచ్చి రెట్టింపు ఉత్సాహంతో తిరిగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆయన సేవలు అందించి రాష్ట్రాన్ని అభివృధి వైపు పరుగులు పెట్టించాలని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీముఖ్యమంత్రినారాచంద్రబాబు బాబు నాయుదుకుఅమ్మ వారి ఆశీసులు ఉండటంతో పాటు త్వరగా కేసుల నుండి బయట పడి తిరిగి ప్రజా క్షేత్రంలోకి అడుగు పెట్టాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలోరఘునాథ్శ్రీరామ్ వాల్మీకి, హొటల్ శంకర్‌రెడ్డి,విద్యాసాగర్, లక్ష్మి, ప్రమీల గురుమూర్తి, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపా విధానాలతో అష్టకష్టాలు పడుతున్న ప్రజలు

### – మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆగ్రహం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపీలో వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే,టిడిపి నాయకులు షాజహాన్ బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం రాత్రి బెంగళూరు బస్టాండు లోని టిడిపి కార్యాలయం ఎదుట పార్టీ నాయకులతో కలిసి సైకో పోవాలి కరపత్రాలను దహనం చేసి,ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కుంటుపడిందని విమర్శించారు.ఓ పక్క సంక్షేమపథకాలు అమలు చేస్తూ మరోపక్క విద్యుత్ చార్జీలు,బస్సు చార్జీలు,నిత్యావసర ధరలనుఅమాంతంపెంచేసి సామాన్యుల నడ్డి విరిచారని విమర్శించారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధిం చిందని గుర్తు చేశారు.దేశంలో ఏపీకి ఒక గుర్తింపు తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు దేనని కొనియాడారు.అటువంటి వ్యక్తిని ఎటువంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేసి, జైలులో పెట్టి ఇబ్బందులకు గురి చేయడం సమం జసం కాదన్నారు.మరో ఆరు నెలల్లో రాష్ట్ర ప్రజ లకు మంచి రోజులు వస్తాయని,ఏపీలో తెలుగు దేశం పార్టీ తిరుగులేని విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జునైద్ అక్బరీ,నాగూర్ వలి,షంషీర్ నాదెండ్ల విద్యాసాగర్,బాలు స్వామి, గంగారపు నవీన్ చౌదరి,గిరీష్ కుమార్,బాలమాలి శేఖర్,పూలకుంట్ల హరిబాబు,రెడ్డిబూ, నాగ మణి, హసీనాటిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడిగిన ముత్యం లా చంద్రబాబు నాయుడు బయటికి రావాలి



శ్రీ వెంకటేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శనం చేసుకుంటున్నా భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** చేయని తప్పుకు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ను అక్రమంగా అరెస్టు చేశారని జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు సోమవారం నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం లా బయటికి రావాలని దేవీ నవరాత్రుల సందర్భంగా సోమవారం రాత్రి జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం నందు,పెద్ద బజార్ నందు ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో, అలాగే శ్రీ జంబులింగేశ్వర స్వామి ఆలయంలో, అంబా భవాని దేవాలయంలో,నాగుల కట్ట లోని శ్రీ చౌడేశ్వరీ దేవి ఆలయంలో, మార్కెట్లో ఉన్నగంగమ్మ దేవాలయంలో, పెద్దమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపి రాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ 40 సంవత్సరాల పైబడి అనుభవం ఉన్న వ్యక్తిని ఒక్కసారిగా వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయించి జైల్లో పెట్టించడం చాలా బాధాకరమని అన్నారు ఎప్పటికైనా చేయని తప్పును చేశారని అక్రమంగా అరెస్టు చేయించడం ఆ ఫలితం అనుభవించక తప్పదని అన్నారు అనంతరం ఆలయాల కమిటీ సభ్యులుసత్కరించడంజరిగింది. రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డిజమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధి, లోని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



చౌడేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భూపేష్ రెడ్డి

# ఏపీ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

### – టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్



**కురబలకోట,మేజర్ న్యూస్ :** సైకిల్ పాలన రావాలి – రాష్ట్రం బాగుపడాలని దుర్గమ్మ తల్లిని టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ ప్రార్థించారు.పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు సోమవారం 7 రాత్రి నుండి 7.05 గంటల మధ్య కురబలకోట మండలం అంగళ్లులో సైకో పోవాలి కరపత్రాలను టిడిపి శ్రేణులతో కలిసి దగ్ధం చేశారు.ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ వైకాపా అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు.అన్ని రంగాల్లో రాష్ట్రం బాగా వెనుకబడి పోయిందన్నారు.సంక్షేమం పేరిట సామాన్యులను నిలువు దోపిడీ చేస్తున్నారని విమర్శించారు.మాజీ చంద్రబాబు నాయుడుని తప్పుడు కేసుల్లో ఇరికించి జైలులో ఇబ్బంది పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆ దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు మచ్చలేని చంద్రుడిలా త్వరలోనే జనం మధ్యలోకి వస్తారని,మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజల కష్టాలు తీరుస్తారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపినాయకులు ,మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి లక్కీడ్రా విజేత నరేంద్ర



లక్కీ డ్రా విజేతకు బహుమతిని అందజేస్తున్న ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి

**నందలూరు మేజర్ న్యూస్:** దసరా మహోత్సవాల సందర్భంగా నాగిరెడ్డి పల్లె గ్రామంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో నిర్వహించిన లక్కీ డ్రా నందు మేస్త్రి నరేంద్ర విజేతగా నిలిచి మొదటి బహుమతి 225 గ్రాముల వెండి వస్తువులను గెలుచుకున్నాడు. ఈ డ్రా కార్యక్రమానికి ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ద్వితీయ బహుమతి వాషింగ్ మిషన్ ను ఎల్లంపల్లి సుధీష్ణ, తృతీయ బహుమతి రిఫ్రిజిరేటర్ ను మస్తాన్, నాలుగో బహుమతి 25 గ్రాముల వెండి శంకు చక్రాలు నిచ్చెన మెట్ల గురుప్రసాద్ లు గెలుచుకున్నారు. అలాగే 30 మందికి కన్సోలేషన్ బహుమతులను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధవి, వైసీపీ నాయకులు హిమగిరి నాది యాదవ్, విజయుడు, ఆలయ అధ్యక్ష, ఉపాధ్యక్షులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు యంబలూరు నరసింహ ప్రసాద్, మంచి కంటి నారాయణ, మహిళా మండలి అధ్యక్ష, ఉపాధ్యక్షులు గెలివి జయలక్ష్మి, చలపాటి మాధవి, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అన్ని దానములే కెల్లా అన్నదానము గొప్పది



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లె గ్రామంలోని బాలింతమ్మ తల్లి దేవాలయం దగ్గర మాజీ సర్పంచ్ రంగారెడ్డి బాల వెంకటరెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల లెక్కల అన్నదానము గొప్పదని, లింగారెడ్డి పల్లె మాజీ సర్పంచులు, రంగారెడ్డి, బాల వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం దసరా పండగ ఉత్సవాల్లో భాగంగా లింగారెడ్డి పల్లె గ్రామంలో బాలింతమ్మ తల్లి దేవస్థానం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం, మరియు మహిళల చే కోలాటం, ఇతర సంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు, గ్రామ పెద్దలు అన్నదాన దాతలైన స్వామి రంగారెడ్డి, రంగస్వామి రెడ్డి, తులసమ్మలు తెలిపారు. అనంతరం కొత్తపల్లి, వంశస్థులందరూ బాలింతమ్మ తల్లికి అర్చనలు చేసి, కుంకుమార్చనలు తిలకమ్ములు దిద్ది, భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం లింగారెడ్డి పల్లె రాష్ట్ర అవార్డు గ్రహీత ఎస్. భజన పుల్లయ్య గారి అల్లుడు, ముండ్లపాటి, ప్రసాద్ రావు ఆధ్వర్యంలో లింగారెడ్డి పల్లె మురళీకృష్ణ కోలాట బృందం చే, ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# దసరా ఉత్సవాల్లో కడప ఎస్పీ సిద్ధార్థ కౌశల్‌ని ఘనంగా సత్కరించిన సూరిశెట్టి శివప్రసాద్ గుప్తా

**మైదుకూరు మేజర్ న్యూస్ :** దసరా ఉత్సవాల్లో కడప ఎస్పీ సిద్ధార్థ కౌశల్‌ని ఘనంగాసత్కరించినమైదుకూరుఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి శివప్రసాద్ గుప్తా సన్మానించడం జరిగింది. అమ్మవారి శాల పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు చేయించి తీర్థప్రసాదాలు అందజేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.



# దసరా రోజు పాలపిట్టను ఎందుకు చూస్తారు.? ప్రాముఖ్యత ఏంటి.?



## వైస్ ప్రిన్సిపాల్ తెలుగు లెక్చలర్ భూమి రెడ్డి రవి కళ్యాణ్

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** దసరా రోజు పాలపిట్టను ఎందుకు చూస్తారు. ప్రాముఖ్యత ఏంటి అన్న విషయంపై మైదుకూరు బాల శివ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ తెలుగు లెక్చలర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూదసరా రోజు సాయంత్రం జమ్మీ ఇచ్చిపుచ్చుకున్న తర్వాత పాల పిట్టను చూడడం ఆనవాయితీగా వస్తుంది. సాయంత్రం ప్రజలు ఊరి చివరకు వెళ్లి పొలాల మధ్య పాలపిట్టను చూస్తుంటారు. టెక్నాలజీ ఎంత మారుతున్నా ఇప్పటికే ఈ ఆనవాయితీని పాటిస్తూ వస్తున్నారు ప్రజలు. ఇంతకీ దసరా రోజు పాలపిట్టను ఎందుకు దర్శించుకుంటారు. అసలు దీని వెనకాల ఉన్న పురాతన ప్రాశస్త్యం ఏంటి. తెలియాలంటే ఈ స్టోరీలోకి వెళ్లాల్సిందేదసరా పండుగను సంబురంగా జరుపుకునేందుకు ప్రజలంతా సిద్ధమవుతున్నారు. విజయాలను ఇచ్చే విజయ దశమి పర్వదినం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రతీ ఒక్కరూ కోరుకుంటున్నారు. ఇదిలా ఉంటే విజయదశమి అనగానే తెలంగాణ ప్రాంతంలో జమ్మీ గుర్తుకొచ్చినట్లే, పాల పిట్ట సైతం గుర్తొస్తుంది. దసరా రోజు సాయంత్రం జమ్మీ ఇచ్చిపుచ్చుకున్న తర్వాత పాల పిట్టను చూడడం ఆనవాయితీగా వస్తుంది. సాయంత్రం ప్రజలు ఊరి చివరకు వెళ్లి పొలాల మధ్య పాలపిట్టను చూస్తుంటారు. టెక్నాలజీ ఎంత మారుతున్నా ఇప్పటికే ఈ ఆనవాయితీని పాటిస్తూ వస్తున్నారు ప్రజలు. ఇంతకీ దసరా రోజు పాలపిట్టను ఎందుకు దర్శించుకుంటారు. అసలు దీని వెనకాల ఉన్న పురాతన ప్రాశస్త్యం ఏంటి. తెలియాలంటే ఈ స్టోరీలోకి వెళ్లాల్సిందేపాలపిట్టను చూస్తే విజయం దక్కుతుందనే నమ్మకం వెనకాల పురాణ గాథ ప్రాచుర్యంలో ఉంది. త్రేతా యుగం లో రావణా సురిడితో శ్రీరాముడు యుద్ధానికి బయలుదేరిన సమయంలో పాలపిట్ట కనిపిస్తుంది. ఆ రోజు విజయదశమి కావడం విశేషం. అయితే అనంతరం జరిగిన యుద్ధంలో రావణ సంహారం జరిగి, రాముడు విజయం సాధిస్తారు. దీంతో పాలపిట్టను చూడడం శుభశకునంగా భావించడం ఆనవాయితీగా వస్తోంది. ఇక మహాభారతంలోనూ పాలపిట్ట ప్రస్తావన ఉంది. పాండవులు జమ్మి చెట్టు మీద దాచిన ఆయుధాలను ఇంద్రుడు పాలపిట్ట రూపంలో కాపాలా కాశాడని పురాణాలు చెబుతున్నాయి. అలాగేపాండవులు అజ్ఞాత వాసాన్ని ముగించుకొని తిరిగి తమ రాజ్యానికి పయణమైన సమయంలోనూ వారికి పాలపిట్ట దర్శన మిచ్చిందని, దీంతో పాలపిట్ట కనిపించినప్పటి నుంచి పాండవులకు అన్ని విజయాలే దక్కాయని అందుకే పాలపిట్ట విజయానికి సూచికగా భావించడం నమ్మకంగా మారింది. పాలపిట్టకు పురాణాల్లో ఉన్న ప్రాముఖ్యత, ప్రాశస్త్యాన్ని పరిగణలోకి తీసుకునే తెలంగాణ ప్రభుత్వం పాల పిట్టను రాష్ట్ర పక్షిగా గుర్తించిన విషయం తెలిసిందే. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిశా, బిహార్ రాష్ట్రాలు కూడా పాలపిట్టను అధికారిక పక్షిగా గుర్తించాయి అని తెలపడం జరిగింది.

# నారా లోకేష్ బాబు పిలుపు మేరకు..దేశం చేస్తోంది రావణ దహనం.. మనం చేద్దాం జగనాసుర దహనం

## రెడ్యం దంపతుల ఆధ్వర్యంలో జగన్ బొమ్మల్ని, సైకో పోవాలి అన్న ప్లకార్డులను మంటల్లో వేసి దహనం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** సాక్షాలు, ఆధారాలు లేకుండా అక్రమంగా తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును జైలుకు పంపడాన్ని, అనారోగ్యంగా ఉన్నప్పటికీ ఆసుపత్రికి పంపకుండా వేధించడాన్ని నిరసిస్తూ... తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ బాబు పిలుపు మేరకు.. విజయ దశమి సందర్భంగా సోమవారం సాయంత్రం 7:00 నుండి 07:05 నిమిషాల వరకు దేశం చేస్తోంది రావణ దాహనం- మనం చేద్దాం జగనా సుర దహనం అంటూ తెదేపా రాష్ట్ర సీనియర్ నేత, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, ఆయన సతీమణి తెలుగు మహిళ జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి రెడ్యం లక్ష్మీ ప్రసన్న ల ఆధ్వర్యంలో ఖాజీపేట మండలం దుంపలగట్టు లోని రెడ్యం స్వగృహం సమీపంలో జగన్, మంత్రులు, వైసిపి నేతల చిత్రాలను, సైకో పోవాలి అన్న నినాదంతో ఉన్న ప్లకార్డులను మంటల్లో వేసి దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తపరిచారు. శ్రీ నారా చంద్రబాబు నాయుడును, ఆయన కుమారుడు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ బాబును మహిళలైనా ఎన్టీఆర్ కుమార్తె చంద్రబాబు సతీమణి శ్రీమతి నారా భువనేశ్వరమ్మ, ఎన్టీఆర్ మనవరాలు లోకేష్ సతీమణి శ్రీమతి నారా బ్రాహ్మణి లను సైతం వేధించడాన్ని తెదేపా శ్రేణులు ముక్తకంఠంతో ఖండిస్తూ నినదించారు. చంద్రబాబు గెలుపు కోసం, తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు ఎంతకైనా తెగిస్తామని వారు ముక్తకంఠంతోఎలుగెత్తి చాటారు. ఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ చంద్రబాబును జైల్ లోనే అంత మందించాలని కుట్ర పన్నుతుండడం, లోకేష్ బాబుని సైతం జైలుకు పంపాలని కుతంత్రాలు చేయడం వైసిపి మార్కు నీచ రాజకీయమని ఆయన ధ్వజమెత్తారు. వైసిపి గెలుపుపై నమ్మకం లేకే ఇలా బరితెగిస్తున్నారని దీనిని ప్రతి నేత, కార్యకర్త అడ్డుకోవాలని అవసరమైతే ఎంతకైనా తెగించాలని రెడ్యం నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు రెడ్యం నాగేశ్వర్ రెడ్డి, మామిళ్ల సుబ్బారెడ్డి, ఇండ్ల వెంకట్ రెడ్డి, తవ్వా సుబ్బారెడ్డి, దాసరి బాల యాదవ్, బండి వెంకటసుబ్బారెడ్డి, మున్నెల్లి సుబ్బరాయుడు, ఇండ్ల పుల్లారెడ్డి, కల్లూరు మల్లికార్జున, తొర్రి వేముల బాలయ్య, పత్తి పుల్లారెడ్డి, తప్పెట కృష్ణారెడ్డి, తుమ్మల రామసుబ్బారెడ్డి, ఇరగ దిండ్ల వెంకటేష్, చింతకుంట సుభాన్ భాష, రెడ్యం అభిలాష్ రెడ్డి, గువ్వల పెద్ద పుల్లయ్య, మున్నెల్లి వెంకటసుబ్బయ్య, ఇండ్ల సిద్ధార్ధన్ రెడ్డి , మున్నెల్లి వెంకటరమణ, గాలివీటి చెన్నారెడ్డి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, అప్పనపల్లి సాయి, చాట్ల సుబ్బయ్య, పసల జయిన్న, నేలటూరు విజయ్ , చాట్ల రాజశేఖర్ పెద్ద ఎత్తున తెదేపాశ్రేణులు పాల్గొన్నారు.

# టిడిపి,జనసేన ఆధ్వర్యంలో సైకో పోవాలి కరపత్రాలు దగ్ధం

## - తరలివచ్చిన ఇరు పార్టీల నాయకులు,కార్యకర్తలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధినాయకత్వం పిలుకు మేరకు సోమవారం రాత్రి 7 గంటల నుండి 7.05 మధ్య పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్ నందు టిడిపి,జనసేన శ్రేణులు సైకో పోవాలి కరపత్రాలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ నిరసనకు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులుశ్రీరామ్‌చినబాబు, జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి, టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్,జనసేన ఉమ్మడి జిల్లాల సంయుక్త కార్యదర్శి జంగాల శివరాం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్షపూరిత,విధ్వంసకర విధానాలను అవలంబిస్తున్నారన్నారు. ప్రతిపక్ష టిడిపి నాయకులను వేధించడం,తప్పుడుకేసులుపెట్టడం ఆనవా యితీగా మారిపోయిందన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో చంద్రబాబు నాయుడుకు ఎటువంటి మచ్చా లేదన్నారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన వైకాపాప్రభుత్వం తన ఉనికిని కాపా డుకోవడానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్టు చేసి ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపి ంచారు. ఈ నేపథ్యంలోపోలీసులుపెద్దఎత్తున నిమ్మనపల్లి సర్కిల్ చేరుకొని కరపత్రాలు దహనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించగా టిడిపి నాయకులు వారితో వాగ్వివాదానికి దిగారు. శాంతి భద్రతలను పరిరక్షించే వారే పోలీసులని,పోలీస్ వ్యవస్థ అంటే తమకు ఎంతో గౌరవమని అయితే వారు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించడం సబబు కాదన్నారు. అధికారం ఏ పార్టీకి శాశ్వతం కాదనే విషయాన్ని పోలీసులుగ్రహించాలని హితవు పలికారు. అధికార పార్టీ ఎన్ని కుట్రలు పన్నినా వచ్చే శాసనసభ ఎన్నికల్లోటిడిపి-జనసేన ప్రభం జనం సృష్టించడం ఖాయమనివారుధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్, చీకలబైలు సర్పంచ్ ప్రభాకర్, శ్రీరాములు, ముద్దు కృష్ణమనాయుడు,మహబూబ్ ఖాన్, ఉమేష్ ,ప్రతాప్,గండికోట గణేష్, రామ్మూర్తి, మోడెం నాగ రాజు,జనసేన నాయకులు జగదీష్ పాల్గొన్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి పర్వదినం



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** అదే స్ఫూర్తితో పోలీసుల విధుల్లో కూడా ఎటువంటి ఆటంకములు ఏర్పడకుండా విజయం దిశగా అడుగులు పడాలని, పోలీస్ స్టేషన్ నందు మంగళవారం ఆయుధపూజ నిర్వహించి అమ్మవారిని వేడుకుంటూ, ఆశీస్సులు తీసుకుంటున్న పులివెందుల అర్బన్ ఇన్స్పెక్టర్ రాజు, యస్.ఐ హుస్సేన్, ఏ.యస్.ఐ స్వామి, నిఘా విభాగం ఇంచార్జ్ రాజేశ్వర్ రెడ్డిసిబ్బంది. అదేవిధముగా కనకదుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన అర్బన్ ఇన్స్పెక్టర్ రాజు తెలిపారు. పోలీసుల సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు

## సిఐ రాజు దంపతులకు ఘన సన్మానం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిఆలయంలోవిజయదశమి పండుగ పురస్కరించుకొని అర్బన్ సిఐ రాజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఆలయ చైర్మన్ కొత్త రవి కుమార్ చేతుల మీదుగా సీఐ రాజు దంపతులకు ఘన సన్మానం లభించింది. ఈ కార్యక్రమాల్లో భాగంగాదసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఆయనతో పాటు ఆయన సతీమణి ఇరువురు కలిసి సోమవారం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయానికి. విచ్చేశారు. ఈ సందర్భంగా చివరి రోజు విజయలక్ష్మి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజు మాట్లాడుతూ చెడుపై మంచిని సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అన్నారు ప్రజలందరికీ అమ్మవారి అనుగ్రహం లభించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఏ ఎస్ ఐ చంద్రశేఖర్,ఆర్యవైశ్యసంఘం సభ్యులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలతో మమేకమయ్యేందుకే జనసేన పల్లెబాట

## - ఆ పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ రాందాస్ చౌదరి వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రజలతో మమేకమయ్యేందుకే జనం కోసం జనసేన పల్లెబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి పేర్కొన్నారు. ఇందులో భాగంగా మదనపల్లి రూరల్ మండలం కట్టుబావి,గొల్లపల్లిలో గంగారపు రాందాస్ చౌదరి ఆధ్వర్యంలో జనసేన నాయకులు కార్యకర్తలు, వీరమహి ళలతో కలసి ఇంటిఇంటికి కరపత్రాలు అందజేసి ప్రజల్లోకి పవనకళ్యాణ్ సిద్ధాంతలను, గాజుగ్లాసు గుర్తును విస్తృతంగా తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్రానికి మంచి రోజులు రావాలంటే జనసేన-టిడిపి కూటమి అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రజలు ఈ కూట మికి అఖండ మెజారిటీనిచ్చి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం,జిల్లా జాయింట్ సెక్రటరీ గజ్జల రెడ్డెప్ప,టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్,రూరల్ మండల అధ్యక్షులు గ్రానైట్ బాబు,రెడ్డెమ్మ, కుమార్, చంద్రశేఖర, లవన్న, జనార్ధన్, నవాజ్, నారాయణ స్వామి,శంకర,రఘు రాములు,సత్య,అఖిల్ పాల్గొన్నారు.



# వైభవంగా దేవి శరన్నవరాత్రులు



**జమ్మలమడుగు, మేజర్ న్యూస్:** జమ్మలమడుగు పట్టణంలో దేవి శరన్నవరాత్రులు వైభవంగా జరిగాయి. అమ్మవారికి తొమ్మిది రోజులు, తొమ్మిది రకాల అలంకరణతో, తొమ్మిది రూపాలలో దర్శించి భక్తులు పరవశం చెందారు. పట్టణంలోని అంబాభవాని దేవాలయంలో రంగరాజుల కుటుంబానికి చెందినవారు, కన్యకాపరమేశ్వరి ఆలయంలో వైశ్యకులానికి చెందినవారు, చౌడమ్మ దేవాలయంలో సాలే, తోగటి కులానికి చెందినవారు అమ్మవారి నవరాత్రులు అత్యంత వైభవంగా చేశారు. తొమ్మిది రోజులు ప్రజలందరూ అమ్మవారి దర్శనం చేసుకునేలా ఆలయ నిర్వాహకులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ప్రతిరోజు రాత్రి మొత్తం అమ్మవారి భజనలతో గడిపేలా అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జమ్మలమడుగు పోలీసులు భద్రత కల్పించారు. దసరా నవరాత్రుల సందర్భంగా సాలే, తొగట కులాల వారు జ్యోతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు జ్యోతులను మోస్తూ అమ్మవారిని కీర్తిస్తూ భజనలు చేస్తూ ఊరంతా ఊరేగించి తిరిగి అమ్మవారి సన్నిధికి చేర్చారు. చౌడమ్మ దేవాలయం నుంచి మొదలైన జ్యోతి ఉత్సవాలలో వేలాది మంది భక్తులు భక్తితో పారవశ్యంతో పాల్గొన్నారు. 40 జ్యోతులతో పట్టణంలో తెల్లవారులు భజనలు చేస్తూ, నృత్యం చేస్తూ చౌడమ్మ దేవతపై తమకున్న భక్తిని ప్రదర్శించారు. చౌడమ్మ దేవాలయం కమిటీ అధ్యక్షుడు తిరుమల దాసు నేతృత్వంలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

# కనకదుర్గ అమ్మవారిని" దర్శించుకున్న బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** మంగళవారం అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం వెంకట రాజంపేటలో వెలిసి యున్న శ్రీ కనకదుర్గా అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు పాల్గొని ప్రత్యేక పూజాలంకరణలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని అక్రమంగా అరెస్టు చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వెంటనే కడిగిన ముత్యంలా బయటకు రావాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బత్యాల గారిని శాలువతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.లిలిఅనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలను భక్తులతో కలిసి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్పీ చైర్మన్ ఆకేపాటి



**నందలూరు మేజర్ న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి తనయుడు మేడ కృష్ణతేజ రెడ్డి లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ముందుగా ఆలయ అధ్యక్ష, ఉపాధ్యక్షులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ చొప్ప ఎల్లారెడ్డి, అరిగెల సౌమిత్రి, గంపా సుధాకర్, గడికోట వెంకట సుబ్బారెడ్డి, గుండు మల్లికార్జున రెడ్డి, గుండు గోపాల్ రెడ్డి, అరిగే మనీ, అరిగే హరిబాబు, గుండు గోపాల్ రెడ్డి, ఆనాల మధు, సర్పంచ్ జంబు సూర్యనారాయణ, జిల్లా వర్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, ఏజీపీ షమీముల్లా ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ చార్జీలు దోపిడి నియంత్రణలో రవాణాశాఖ అధికారులు విఫలం



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** దసరా పండుగ పేరుతో ప్రైవేట్ ట్రావెల్స్ వారు వసూలు చేస్తున్న అధిక చార్జీల దోపిడీని అరికట్టడంలో రవాణాశాఖ అధికారులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని పి.డి.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న ఆరోపించారు.మంగళవారం నాడు లక్కిరెడ్డిపల్లి మండల దప్పపల్లె గ్రామ పంచాయతి జాంద్రపల్లెలో మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ కంటే అదనంగా రెండింతలు ఆన్ లైన్ యాప్ లు ద్వారా చేర్చి బహిరంగంగా టికెట్ ధరలు ప్రయాణికులు నుండి ప్రైవేట్ ట్రావెల్స్ వసూలు చేస్తున్న రవాణా శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు.దసరా పండుగను ఆసరా చేసుకొని వివిధ ప్రాంతాల నుంచి నగరాలలో స్థిరపడిన వారితో పాటు యువత, విద్యార్థులు,ఉద్యోగులు తమ స్వగ్రామాలకు వచ్చి దసరా పండుగ సంబరాలను ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఉన్న వారికి ఇబ్బంది లేకుండా ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు కూడా ఏపీఎస్ ఆర్టీసీ టికెట్ ధరలకు అనుగుణంగానే ప్రైవేట్ ట్రావెల్స్ టికెట్ ధరలు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ ఆ నిబంధనలను తుంగలో తొక్కి ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు టికెట్ ధర కంటే రెండింతలు అధిక ధరలకు టికెట్లు విక్రయిస్తూ ప్రయాణికుల జేబులకు చిల్లులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి నుండి విజయవాడకు ఆర్టీసీ టికెట్ 721 రూపాయలు ఉండగా ప్రవేట్ ట్రావెల్స్ యజమానులు అదే టికెట్ ధరను 1380 నుండి1500 రూపాయలు,రాయచోటి నుండి హైదరాబాద్ కు ఆర్టీసీ టికెట్ 764 రూపాయలు ఉంటే ప్రైవేట్ ట్రావెల్స్ వారు 1370 నుండి 3000 రూపాయలు,రాయచోటి నుండి బెంగళూరుకు ఆర్టీసీ బస్సు 353 రూపాయలు,ప్రైవేట్ ట్రావెల్స్ వారు 1199 నుండి 1600 రూపాయలు వరకు ప్రయాణికుల నుండి బహిరంగంగా వివిధ యాప్ లు ద్వారా ఆన్ లైన్ లో చేర్చి ఇలా దోపిడీకి గురి చేస్తున్న రవాణా శాఖ అధికారులు పట్టినట్లు వ్యవహరించడం సరైనది కాదన్నారు.జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోని ప్రయాణికుల నుండి ప్రైవేట్ ట్రావెల్స్ అధిక టికెట్ ధరలను నియంత్రించాలని ఆర్టీసీ ప్రకారమే టికెట్ వసూలు చేసేటట్టు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు అన్నమయ్య జిల్లా నాయకులు స్వరూప్ తేజ,ఈశ్వరయ్య,చంద్రశేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వసంతోత్సవం



**వల్లూరు మేజర్ న్యూస్:**తొమ్మిది రోజుల శరన్నవరాత్రుల పూజల విరామం అనంతరం మంగళవారం శ్రీ వాసవి మాత విజయలక్ష్మి దేవి అలంకారంలో పవళింపు సేవను నిర్వహించారు. మండల కేంద్రమైన వల్లూరులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి (అమ్మవారి శాల)లో వైభవంగా వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు, సోమవారం సాయంత్రం శ్రీ వాసవి మాత విజయదశమిని పురస్కరించుకొని విజయలక్ష్మి దేవి అలంకారంలో శమీ దర్శన గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఈ కార్యక్రమం కొనసాగింది.

## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు

8074010854,9885404140

చిత్తూరు, తిరుపతి జిల్లాలు

7672042522

ఈ నెంబర్లకు సంప్రదించండి

# గ్రామీణ ప్రాంతాల్లో జానపద ప్రాచీన కళలకు వన్నే తేవాలి

**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం. లింగారెడ్డి పల్లె పంచాయతీ హృదయ పేట గ్రామానికి చెందిన భజన గురువు సగిలి పుల్లయ్య వివిధ రాష్ట్రాలలో జానపద కళలు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రాచీన జానపద కళలకు వన్నె తీసుకురావాలని, జానపద చెక్కభజన కోలాటాలలో కళా రత్న, హంస అవార్డు పొందిన , సగిలి పుల్లయ్య, గొల్లపల్లి జయన్న అన్నారు. సోమవారం వారు దసరా సందర్భంగా ప్రాచీన జానపద సంస్కృతి గురించి మాట్లాడుతూ, పూర్వకాల మందు గ్రామీణ ప్రాంతాలలో పెద్దలందరూ ఒకచోట చేరి కాలక్షేపం కోసం, భజనలు చేసేవారు. అలా పల్లె పల్లెల వాడు వాడల భారతీయ సంస్కృతిని పెంపొందించిందికు రామాయణము, భారతము, ఇలా ఎన్నో ప్రజలకు అర్థవంతం ఇచ్చే విధంగా పాటలు పాడుతూ పద్యాలు పాడుతూ వారు చేసిన కష్టాన్ని మరిచిపోయే వారు. హృదయ పేట గ్రామానికి చెందిన సగిలి పుల్లయ్యను హృదయ పేటకు చెందిన సెయింట్ అంతోని ఇంగ్లీష్ మీడియం డ్రిల్ మాస్టర్ ప్రసాద్ రావును ఘనంగా సన్మానించారు

## విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522

## చంద్రబాబు కోసం జమ్మిచెట్టు(శమీ వృక్షం)కు పూజలు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** శ్రీరామచంద్రుడు జమ్మి ఆకులతో శ్రీ అపరాజితాదేవిని పూజించి రావణాసురుడుపై యుద్ధం చేసి గెలిచాడు. ద్వాపరయుగంలో పాండవులు జమ్మిచెట్టుపై ఆయుధాలుంచి, ఆయుధపూజ చేసి కౌరవులపై విజయం సాధించారు. అప్పట్నుంచీ విజయదశమి రోజున జమ్మిచెట్టును పూజించడం ఆనవాయితీగా వస్తున్నందున నేడు వైసిపి ప్రభుత్వ అవినీతిపై ప్రశ్నించినందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి కక్షపూరితంగా అరెస్ట్ చేయించి తెలుగుదేశంపార్టీ జాతీయఅధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో నిర్దోషిగా విడుదలయి ఈ దుర్మార్గపు రాక్షసపాలనను అంతమొందించాలని పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో వరుసగా 44 వ రోజు ఈ విజయదశమి పర్వదినం రోజున స్థానిక కొర్రపాడు రోడ్ నందలి జమ్మిచెట్టుకు పూజలు చేసి బాబు తోనే మేము అంటూ ప్ల కార్డుల(ప్రకటనా పత్రాలు)తో ఆయనకు సంఘీభావం తెలియజేసిన యీ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్రప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె.వెంకటసుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, తెలుగుదేశంపార్టీ యస్టీ సెల్ ప్రధానకార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహా, నందమూరి యువసేవాసమితి కార్యదర్శి గంగుల కృష్ణచైతన్యరెడ్డి, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణావతారంతో ముగిసిన దసరా ఉత్సవాలు




**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** స్థానిక పట్టణంలోని కృష్ణాలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రులలో భాగంగా సోమవారం చివరి రోజు కృష్ణావతారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాలయం కమిటీ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో మంచినీటి సేవ

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సేవా భారతీ ఆధ్వర్యంలో సోమవారం దసరా ఉత్సవాలలో భాగంగా శమీ దర్శనానికి వెళ్లే భక్తులకు స్థానిక శ్రీరాములపేట నాలుగు రోడ్ల కూడలి సమీపంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మంచినీటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలలో భాగంగా శమీ దర్శనానికి వెళ్లే భక్తులు త్రాగునీటి కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ఆర్ఎస్ఎస్ సేవా భారతి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరములుగా మంచి నీటి పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సేవా భారతి బృందం పాల్గొన్నారు.

## శివోహం ఆధ్వర్యంలో అన్న ప్రసాదం



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** స్థానిక పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ రాజరాజేశ్వరీ దేవి సమేత అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో శివోహం అన్నదాన సేవా సంఘం వారు ప్రతి సోమవారం నిర్వహించే అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమం ఈ సోమవారం శివోహం కమిటీ కార్యదర్శి కురుకూటి విజయకుమార్, భార్య లక్ష్మీ సుభాషిణి, కుమార్తెలు జాహ్నవి, శ్రీ భవానీ సహకారంతో నిర్వహించామని శివోహం అన్నదాన సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. దాదాపు 850 మంది ప్రజలు అన్న ప్రసాదం స్వీకరించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు, శివోహం సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా ఉత్సవాలు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరి అమ్మవారి దగ్గర నుంచి జ్యోతి మహోత్సవాలను నిర్వహించారు ఈ ఉత్సవాలు జమ్మలమడుగు పట్టణంలో తొగటవీర క్షత్రియులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి ఉత్సవాల్లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్(లేపాక్షి) చైర్ పర్సన్ శ్రీమతి బడిగించల విజయలక్ష్మి మరియు బడిగించల చంద్రమౌళి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. వైఎస్సార్సీపీ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పురాతన సంప్రదాయాలలో చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. తొగటవీర క్షత్రీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి ఉత్సవాలు నిర్వహించారాన్నారు. పురాతన సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. చౌడేశ్వరి అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన చౌడేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షులు గంజిగుంట తిరుమల దాస్ మరియు ఆలయ కమిటీ సభ్యులను అభినందిచారు.




## ఎస్డీకేఆర్ డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని ప్రారంభించిన రాజకీయ ప్రముఖులు



**అన్నమయ్య, బ్యూరో మేజర్ న్యూస్:** అత్యాధునిక హంగులతో గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం లోని వీరబల్లి మండలంలో అన్ని రకాల సౌకర్యాలతో కళాశాల నిర్మించడం అభినందదగ్గ విషియమని రాజకీయ ప్రముఖులు పేర్కొన్నారు. సోమవారం ఎస్డీకేఆర్ డిగ్రీ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొని యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని వాటిని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందిచాలని కళాశాల డైరెక్టర్ రవిశేఖర్ రెడ్డి, విఆర్డీఎస్ సురేంద్రరెడ్డిని కోరారు. అనంతరం రాజకీయ ప్రముఖులను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాయచోటి నియోజకవర్గం నాయకులు రమేష్ కుమార్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, సుగవాసి ప్రసాద్ బాబు, అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయి లోకేష్, వైసీపీ సీనియర్ నాయకులు గాలివీటి విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గ వైసీపీ యువ నాయకుడు మదన్ రెడ్డి, జడ్పీటీసీ ,లివిన్ డయాగ్నస్టిక్ ఎండీ వివేక్ రెడ్డి, తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి, విఆర్ స్కూల్ అధినేత వెంకట్రామిరెడ్డి, అర్చన మదన్ మోహన్ రెడ్డి,ఎస్డీకేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ధర్మారెడ్డి,కుళాయి రెడ్డి, మధు రెడ్డి, బాబు రెడ్డి, పద్మనాభ రెడ్డి,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకోనున్న చదువులబాబు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** ప్రముఖ రచయిత, బాలసాహితీవేత్త, తెలుగు భాషోపాధ్యాయుడు డి.కె.చదువులబాబు నవంబరు 9వతేదీ కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం న్యూ ఢిల్లీలో అందుకోనున్నారు. ఈ విషయం తెలియజేస్తూ కేంద్రసాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసరావు చదువులబాబుకు ఆహ్వానం పంపారు. చదువులబాబు నాలుగు దశాబ్దాలుగా సాహిత్య రంగంలో కథలు, కవితలు, గేయాలు, వ్యాసాలు మొదలగు వివిధ ప్రక్రియల్లో అనేక రచనలు చేశారు.

## చంద్రబాబుతోనే క్రీడాభివృద్ధి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని, క్రీడాకారులను ప్రోత్సహించాలనే సంకల్పంతో నాడు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నారా చంద్రబాబునాయుడు గ్రామస్థాయి నుండి క్రీడావిధానాన్ని తీసుకునివచ్చి అరకు లో ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుచేసి 120 మందిని క్రీడావిద్యార్థులుగా తయారుచేయడం, విజయవాడ, నాగాయలంక, కాకినాడలలో జలక్రీడా అకాడమీలు, నెల్లూరుజిల్లాలో దేశంలోనే రెండో క్రీడా విశ్వవిద్యాలయానికి కృషిచేయడం, రంపచోడవరంలో గ్రీన్ ఫీల్డ్ నిర్మాణాన్ని తలపెట్టడం, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ప్లేఫీల్డ్ ఏర్పాటుకు కృషిచేయడం, నవ్యాంధ్ర క్రీడాచరిత్రలో మైలురాయిగా రాజధాని అమరావతి ప్రాంతంలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంనందు అత్యున్నత ప్రమాణాలతో, అంతర్జాతీయ స్థాయిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మించి 57వ జాతీయ అంతర్రాష్ట్ర సీనియర్ అథ్లెటిక్ క్రీడలకు ఆతిథ్యమివ్వడం, దేశానికి వన్నెతెచ్చిన క్రీడాక్రారులను సత్కరించడమే కాకుండా ఒలంపిక్స్ రజతపతక విజేత పి.వి.సింధుకు డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగాన్నిచ్చి క్రీడాక్రారులను ప్రోత్సహించిన చంద్రబాబునాయుడుని కేవలం కక్షపూరితంగా అక్రమకేసులుపెట్టి అరెస్ట్ చేయించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పైశాచికత్వానికి పరాకాష్ట అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్రప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె.వెంకట సుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.ఎస్.ఎస్.సుబ్బరాజు నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు ఎస్.సురేష్ కుమార్, మజ్జారి శంకరనారాయణ, కార్యవర్గసభ్యులు పల్లా మురళి, ఓ.కోదండరాముడు, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన విజయదశమి వేడుకలు



**మైదుకూరు మేజర్ న్యూస్:** దసరా విజయదశమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి మైదుకూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి శివప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో మైదుకూరు అమ్మవారి ఆలయంలో ఎంతో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా మైదుకూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులుగా ఉంటూ అమ్మవారి శాల కేంద్రంగా జరిగే పలు కార్యక్రమాలు దసరా ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించి ప్రజల మనల్ని పొందడం జరిగింది. అమ్మవారి సేవలో వివిధ రాజకీయ నాయకులు అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు సన్మానాలు చేయడం జరిగింది. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మైదుకూరులోని అమ్మవారి శాల నుండి విద్యుత్ దీపాలతో దేదివ్య మానంగ వెలిగిపోతున్న దేవి దేవతల విగ్రహాలతో విద్యుత్ అలంకరణ ఎంతో ఆకర్షణీయంగా రాత్రివేళ మరింత రంగురంగుల విద్యుత్ దీపాలు భక్తులను ప్రజా సమూహాన్ని ఆకర్షింప చేశాయి. అంబరాన్ని అంటిన విజయదశమి వేడుకలుకేరళ డప్పుల చప్పులతో విద్యుత్ గొడుగుల మధ్య రంగురంగుల కర కాగితాల నృత్యాలతో అలరించిన పురవీధుల్లో ఊరేగింపుఆకాశంలో హరివిల్లు కొలిపే విధంగా నక్షత్రాలను దగ్గర ఉండి చూసినట్టుగా టపాసులు ఎంతో ఆకర్షియంగా నిలిచాయి. అమ్మవారి అలంకరణతోపాటు రోజువారి కార్యక్రమంలో మైదుకూరు దసరా మహోత్సవం లో భాగంగా పలు కార్యక్రమాలు సన్నాయి వాయిద్యాలతో బజా బజంత్రీలతో సంగీత స్వరాలు నిరంతర పూజలతో భక్తుల కోలాహలంతో భజన కోలాటం తాళ భజన కార్యక్రమాలతో నిరంతరం పూజలు జరుగుతూనే ఉంటాయి. దసరా ఉత్సవాలుఈ నవరాత్రి ఉత్సవాలు విజయదశమితో కలిపిపదిరోజులు వరుసగా జరుపుకుంటారు. ఎక్కువగా దసరా పండుగ సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో వస్తుంది. హిందూ పురాణాలనుఅనుసరించి విజయదశమి చెడుపై మంచి విజయానికి సంకేతంగా జరుపుకుంటారు. తొమ్మిదిరోజులు వివిధ అవతారాల్లో మహిషాసురుని సేనలను నాశనం చేసిన పరాశక్తి తొమ్మిదోరోజున మహిషాసురుణ్ణి సంహరించింది.



## అన్నదానం మహా ప్రదానం

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** దుర్గాష్టమి ముగింపు సందర్భంగా అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండల కేంద్రంలో వెలసిన విజయ దుర్గా దేవి ఆలయంలో మంగళ వారం రాజంపేట నియోజకవర్గ వైసీపీ నేత గాలివీటి విజయ సాగర్ రెడ్డి (మదన్ రెడ్డి ) పూజలు నిర్వహించారు రాజంపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించారు మరియు మండల ప్రజలందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు గాలివీటి విజయభాస్కర్ రెడ్డి ప్రస్తుత మండల అధ్యక్షులు గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి వైసీపీ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

